


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక


స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 12 • పేజీలు : 8 • శనివారం 12 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## రెడ్‌బుక్ యాక్షన్ మొదలు..



- రెడ్‌బుక్‌కు జగన్ ఇన్‌స్పైర్ అయ్యారు..
- వారు ఏ బుక్ పెట్టుకున్నా అభ్యంతరం లేదు
- చట్టాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు
- కియాతో అనంతలో నిరుద్యోగ సమస్య తీర్చగలిగాం
- మీడియాతో మంత్రి నారా లోకేశ్..

**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రం లో రెడ్‌బుక్ యాక్షన్ మొదలైందని, చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు మిగతా 7లో



# 16న ఎపి కేబినెట్ సమావేశం..!

- ఈ నెల 10న జరగాల్సిన కెబినెట్ అజెండా వాయిదా
- రతన్ టాటా చనిపోవడంతో మంత్రి వర్గం వాయిదా..
- చెత్తపన్ను రద్దు,పీ-4 విధానం అమలుపై చర్చించే అవకాశం
- పోలవరం, అమరావతి నిర్మాణాలపైన చర్చకు వచ్చే అవకాశం

**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** ఈ నెల 16వ తేదీన ఏపీ కెబినెట్ భేటీ కానుంది. ఈ నెల 10వ తేదీన జరగాల్సిన కెబినెట్ అజెండా వాయిదా పడటంతో.. ఆరోజు కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. నిన్న జరిగిన కేబినెట్ రోజు..రతన్ టాటా చనిపోవడంతో అజెండాను మంత్రి వర్గం వాయిదా వేసింది. కాగా.. ఈ భేటీలో చెత్త పన్ను రద్దు, పీ-4 మిగతా 7లో



ఆంధ్రపత్రిక పాఠకులకు,
శ్రేయోభిలాషులకు, ప్రతినిధులకు
**దసరా శుభాకాంక్షలు**
దసరా సందర్భంగా ఆంధ్రపత్రిక కార్యాలయానికి
నేడు సెలవు. కావున రేపు పేపర్ వెలువడదు.
పు:న ప్రారంభం 14.10.2024 (సోమవారం)
ఇట్లు
యాజమాన్యం

## ఎపి సర్కార్‌కు కాసుల పంట

- టెండర్లపైనే ఏకంగా రూ.1300 కోట్లు..!
- ముగియనున్న మద్యం షాపుల దరఖాస్తు గడువు..
- క్యూలైన్‌లో ఉన్న వారికే అవకాశం



**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** ఏపీ ప్రభుత్వానికి దసరా వేళ కాసుల పంట పండింది. మద్యం షాపుల టెండర్ల ప్రక్రియలో తొలి అంకం లోనే ఏకంగా రూ.1300 కోట్ల ఆదాయం మిగతా 7లో

## 12వ రోజు



శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా అమ్మవారు



7లో

## ఎపికి మరో తుఫాను!

- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

## టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా నోయల్ టాటా



**ముంబై,అక్టోబరు 11 :** టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు మిగతా 7లో

## రష్యా-ఇరాన్ అధ్యక్షుల భేటీ



**రష్యా, అక్టోబరు 11 :** హెజ్‌బొల్లా అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఈ భీకర దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది.ఇరువురు నేతలు తుర్క్‌మెనిస్థాన్ రాజధాని అష్గాబత్‌లో సమావేశం కానున్నారు. ఈ మిగతా 7లో

## పవన్ పేరుతో బెదిరింపులు..

- కాకినాడ డీఎఫ్‌ఓపై విచారణకు ఆదేశం



**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** కాకినాడ డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు.తన పేరు, కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన మిగతా 7లో







ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మన సంస్కృతికి మూలం

సంస్కృతం భరత జాతి సంపద. భారత జాతీయ భాషగా ప్రకటించండంటూ న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి రావడమే విషాదం.ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఆ మధ్య ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది.దీనిని అప్పుడే సుప్రీం కోర్టు కొట్టేసింది.“దీనికి రాజ్యాంగ సవరణ అవసరం. ఇది పాలసీలకు సంబంధించిన విషయం.దీనిని మేం మార్చలేం. దీనిపై చర్చించడానికి సరియైన వేదిక పార్లమెంట్” అని సుప్రీం ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.హిందీతో పాటు సంస్కృతాన్ని కూడా జాతీయ భాషగా పేర్కొనాలని గుజరాత్ మాజీ అదనపు సెక్రటరీ కెజి వంజార పిల్ వేశారు. సంస్కృత ఉచ్చారణలో జీవశక్తి ఉంటుందని, మెదడు చురుక్కుగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని, లయబద్ధమైన ఉచ్చారణ వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నది ఆయన వాదన. సంస్కృతాన్ని జాతీయ భాషగా చేయడం వల్ల హిందీ,ఇంగ్లిష్ భాషలకు వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన భావం.వంజార ఆలోచనలు,ఆశయం అభినందనీయం.లోక్ సభ చర్చలు, ప్రతి చర్చల్లోని రాజకీయ కోణాలు ఎలా ఉన్నా,మనదైన గొప్ప భాష కలకాలం మన్నడానికి ప్రతి ఒక్కరూ సహకరించడమే సహేతుకం. అవసరార్థం, బతుకు తెరువు కోసం ఇంగ్లిష్ భాష అత్యవసరమైన నేటి కాలంలో,స్థానిక భాషల ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది.బ్రిటిష్ పాలనలోలార్డ్ మెకాలే రుద్దిన విద్యా విధానం వల్ల మనం చాలా నష్టపోయాం.వాటిల్లో మన భాషలుకూడా ఉన్నాయి .'త్రిభాషా సూత్రం' చాలా కాలం చాలా రాష్ట్రాల్లో బాగానే అమలయ్యింది. తమిళనాడు వంటి కొన్ని చోట్ల హిందీ విషయంలోతీవ్ర వ్యతిరేకత వచ్చింది. భాషాభిమనం ఆహ్వానించ తగినదే. దురాభిమానమే కొంపలు ముంచుతుంది. ఈ తీరు వల్లఆ యా రాష్ట్రాల్లో జీవించే అన్యభాషీయులకు పెద్ద అన్యాయం జరుగుతోంది.మాతృభాష /స్థానిక భాష,దేశంలో ఎక్కువమంది మాట్లాడే హిందీ, ప్రపంచభాషగా చెలామణి అవుతున్న ఇంగ్లిష్... ఇలా మూడు భాషలుచదవడం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని భాషా శాస్త్రవేత్తలు కూడా అనేకమార్లు చెప్పారు.అందులో నిజముందని నమ్మవచ్చు.కొన్ని విద్యాలయాలలో ఇంగ్లిష్ తో పాటు కొన్ని విదేశీ భాషలు కూడా అందుబాటులో ఉన్నాయి. బహుభాషలు నేర్చుకోవడం తప్పేమీ కాదు.పైగా ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి.అదే సమయంలో, మనదైన సర్వ విజ్ఞానమంతా నిక్షిప్తమై ఉన్న సంస్కృతాన్ని కూడా తప్పకుండా చదవాలి.అత్యంత ప్రాచీనమైన మన భాషను కాపాడుకోవడంతో పాటు మన ప్రాచీన జ్ఞాన సంపద మళ్ళీ మనకు దగ్గరవుతుంది. మనదేశంలో సంస్కృతం చదివేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది.మార్కుల స్కోరింగ్ నెపంతో కొందరు విద్యార్థులు మాతృభాషను వీడి సంస్కృతం వైపు మొగ్గు చూపిస్తున్నారు.ఇది కేవలం మార్కుల మీద ప్రేమ తప్ప భాషాభిమానం కాదు.ఈ ఆలోచనా విధానంవిద్యా విధానాల లోని లోపాల వల్ల మాత్రమే వచ్చింది.ఇంగ్లిష్ భాషను నేర్చుకోవడం వల్ల ఎన్నో పుస్తకాలు చదవగలుగుతున్నాం,అర్థం చేసుకోగలుగుతున్నాం,పది దేశాలు తిరిగి నెట్టుకు రాగలుగుతున్నాం.అదే స్ఫూర్తి సంస్కృత భాషను అధ్యయనం చేయడంలోనూ చూపిస్తే? గొప్ప జ్ఞానం అబ్బిజీవశక్తి ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతుందని పెద్దలు చెప్పిన మాటలు సత్యవాక్కులు. దేశంలోని వివిధ విద్యాలయాల లోని కోర్సుల్లో ఉండే సంస్కృతం విషయంలో పరీక్షలు రాసే సమయంలో ఎక్కువ మంది ఎక్కువ శాతం సంస్కృతం కంటే ఇంగ్లిష్ లేదా మాతృభాష / స్థానిక భాషలను ఎంచుకుంటున్నారు.'దేవనాగరి' లిపిని ఎంచుకుంటేనే సంస్కృత భాషా పరంగా సంపూర్ణమైన న్యాయం జరుగుతుంది, ప్రయోజనం సిద్ధిస్తుందని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఈ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తున్నారు కానీ ఆచరణలో అది జరగడం లేదు.దీనిపై కేంద్రంతో పాటు ,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిబద్ధతతో దృష్టి సారించాలి.మన జ్ఞానమంతా వేదాల్లోనే ఉందని కదా మన పెద్దలు చెప్పారు.మన శాస్త్రాలన్నీ మొన్నటి వరకూ సంస్కృతంలో ఉన్నాయని కదా వారి వాదన.మన దేశాన్ని దురాక్రమించిన అనేక దేశస్తులు మన సంపదతో పాటుమన వేద సర్వస్వాన్ని పట్టుకెళ్ళిపోయి,మనవారితోనే ఆ విశేషాలు తెలుసుకొని వారి భాషల్లోకి అనువదించుకున్నారనే వేదనామయమైన వాదనలు మనకు తరచూ వినపడుతూ ఉంటాయి. మన శాస్త్రాలు చదివి, రహస్యాలు తెలుసుకొని తిరిగి మనకే వాటిని అమ్మే దుస్థితులు వచ్చాయన్నది సంప్రదాయవాదుల వేదన.ఇటువంటి దుస్థితిలోనూ మన దేశంలో ఇప్పటికీ సంస్కృతం మాట్లాడేవారు ఉండి ఉండడం మన అదృష్టం. కర్ణాటకలోని మత్తూరు అనే గ్రామంలో అందరూ పూర్తిగా సంస్కృతంలోనే మాట్లాడుతారు. అది వారికి వాడుక భాష, వ్యావహారిక భాషగా ఉండడం గొప్ప విశేషం.ఈ ఊరును ఆదర్శంగా తీసుకొనే ప్రయత్నంలో కొందరు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు.మన దేశ నాగరికత విలసిల్లిన గత చారిత్రక వైభవంలో సంస్కృతం స్థానం శిఖరాయమానం. గ్రీకు,ల్యాటిన్,జర్మన్,ఫ్రెంచ్ మొదలైన భాషలు ఇంకా విలసిల్లుతున్నాయి. వాటిల్లోని అనేక పదాలకు -సంస్కృత పదాలకు ఎంతో సారూప్యత ఉందని గమనించవచ్చు. భారతీయ భాషలతో పాటు అనేక ప్రపంచ భాషలకు కూడా సంస్కృతమే మూలమనే వాదన కూడా ఉంది. ఈ అంశంపై ఇంకా విస్తృతంగా అధ్యయనం జరగాల్సి వుంది. శబ్దశక్తి అపారంగా కలిగి, శ్రావ్యతలో తలమానికంగా నిలిచి, గొప్ప చారిత్రక నేపథ్యం కలిగి వున్న సంస్కృతం ఇంకా ఎన్నో రెట్లు ప్రచారంలోకి రావాలి. వాడుక పెరగాలి.మన వికాసానికి దోహదకారిగా నిలుపుకోవాలి.అమరభాషను మరవకుండా అధ్యయనం పెంచుకుంటూ ముందుకు సాగడం వివేక శోభితం, విజ్ఞాన భరితం. ప్రభుత్వాలు, ప్రజలు కలిసి సాగితేనే సర్వ సంకల్పాలు నెరవేరుతాయి.

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం

## అక్టోబర్ 12... ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం

మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన “ఆర్ట్రో” నుండి ఉద్భవించింది, అంటే “ఉమ్మడి”, మరియు “ఐటిస్”, అంటే “మంట”. మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్రపూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదలవుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచిపోయి కదపా లంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని “ఆస్టియో ఆర్థ్రైటిస్” అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని “ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్’ అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని “సొరియాటిక్ ఆర్థ్రైటిస్” అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని “రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని “వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే ‘ప్రపంచ ఆర్థ్రైటిస్ దినం’ సందర్భంగా ఈ కీళ్లవాతం గురించి అవగాహన కలిగి వుండాలి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే ‘రోగ నిరోధక వ్యవస్థ’. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిములూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల ‘ఆటో ఇమ్యూన్’ సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువ్కెన ‘సైనోవియం’ పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పుల్కెతే శరీరంలోని ఏదో ఒకవ్కెపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వ్కెపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న




జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించుకోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకుపోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండకపోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవ్కెనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# సేవయే ఆనందానికి రాజమార్గం



ఒత్తిడి వద్దు ఓపికయే ముద్దు నేడు ప్రతికూల బావాల నియంత్రణ పద్ధతుల పట్ల అవగాహన లేదు డెంటల్ హైజీన్ అంటే పళ్ళు తోముకోవడం చిన్నప్పుడే నేర్పుతారు కానీ మెంటల్ హైజిన్ అంటే మనసును ఎలా శుభ్రం చేసుకోవాలో మరిచిపోతున్నాం నేర్పే వాళ్ళు లేరు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై ఒంటరి కుటుంబాల సంఖ్య పెరిగి మనోవ్యాకులత విస్తరిస్తుంది మనసు శుభ్రతకు మంచిమాటలే సాధనం ఇంట్లో పెద్ద దిక్కు కరువైంది అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్య బాబయ్య మామ య్యల ఓదార్పులు ఆత్మీయత కరువైం ది ఆందోళన వరమైంది అందరు ఉండి అనాథలై ఆక్రందనలే ఆస్తులై నాయి మానవీయ విలువలకు తిలోదకాలు ఇవ్వడంలో పోటీ పడుతున్నాం పోలికత్వం పోటీ తత్వం జీవన తత్వం అయింది మాట్లాడని వారే బంధువులైనారు సోషల్ స్టేటస్ అనే ఫోబియా రోగం ముదిరి రక్త సంబంధీకుల మధ్య తగాదాలు హత్యలు ఆత్మహత్యలు సామాజిక లక్షణమైంది ధ్యానం శ్వాస క్రియ మనసును ప్రశాంతంగా వుంచుతుంది ఆధ్యాత్మికతతో అంతర్గత ఆనందం చేకూరుతుంది ఆనందం రెండు రకాలు పొందడం వల్ల కలిగేది ఇవ్వడం వల్ల కలిగేది ఇవ్వడం వల్ల కలిగే ఆనందం సంతోషాన్ని ఎక్కువ సంతృప్తిని ఇస్తుంది కలిగిన ఆనందాన్ని ఇష్టమైన వారితో పంచుకుంటాం ఇది పరిణితి చెందిన ఆనందం ఇవ్వడం పంచుకోవడం ద్వారా కలుగుతుంది ప్రతి వ్యక్తి తీసుకునే స్థాయి నుండి ఇచ్చే స్థాయికి ఎదగడమనేది మనసును పరిశుద్ధం చేసి అపారమైన ఆనందాన్ని కలిగిస్తుంది కుంగుబాటుకు కంగారుపడక ఇతరుల కోసం సేవ చేయడం మీలో విప్లవాత్మక మార్పుతెస్తుంది.సేవ మనలో చైతన్యం తెస్తుంది సేవే జీవిత లక్ష్యమైతె భయాన్ని తొలిగించి జీవితానికి ఒక అర్థాన్నిస్తుంది మనసు ప్రశాంతత పొందుతుంది ఇతరుల మానసిక స్థితి మెరుగు పరచడమే సేవకు అత్యుత్తమ రూపం ఈ సమాజానికి మనం ఎలా ఉపయోగపడగలం ప్రశ్నించుకుందాం? సేవలో నిమగ్నమౌదాం సేవయే ఆనందానికి రాజమార్గం అని చాటుదాం

నేదునూరి కనకయ్య

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత



దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు.

**విజయదశమి:** దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

# అయ్యప్ప చిన్ముద్ర రూపం దేనికి సంకేతం

హరిహరసుతుడు అయ్యప్ప స్వామి వెలసిన పవిత్ర క్షేత్రం శబరిమల. తను దర్శనం కోసం వచ్చే భక్తులను స్వామివారు చిన్ముద్ర రూపంలో అభయమిస్తారు.హరిహరసుతుడు అయ్యప్ప స్వామి వెలసిన పవిత్ర క్షేత్రం శబరిమల. తను దర్శనం కోసం వచ్చే భక్తులను స్వామివారు చిన్ముద్ర రూపంలో అభయమిస్తారు. అయితే ఈ చిన్ముద్రలో నిగూఢమైన అర్థం ఉంది. ముద్ర అంటే అభినయం. ‘చిన్’ అనే పదం ‘చిత్’ను సూచిస్తుంది. సిద్ధింపజేసేది అని అర్థం. చిన్ముద్రలో జాగురూకత నిండుగా కనిపిస్తుంది. దీనిలో చూపుడు వేలు అహంకారాన్ని, బొటన వేలు బ్రహ్మం, మిగిలిన మూడు వేళ్లు రాజస, తామస, సత్వగుణాలను సూచిస్తాయి. చూపుడు వేలు ఎప్పుడూ ఇతరుల తప్పులను చూపించి నిందలు మోపడానికి, భయపెట్టడానికి ఉపయోగిస్తాం. అందుకే జపం చేసే వేళ ఈ వేలుని ఉపయోగించరు. ఈవేలిని అహంకారానికి చిహ్నంగా భావిస్తాం.



**అయ్యప్ప చిన్ముద్ర రూపం దేనికి సంకేతం**

బొటన వేలు మిగతా నాలుగు వేళ్లకు ఆధారం. ఇదే గనుక లేకపోతే ఏ పనులు చేయలేం. మిగతా వేళ్లు కూడా శక్తిని కోల్పోతాయి. అందుకే బొటనవేలిని ఆత్మగా, ఆధారం బ్రహ్మంగా చెబుతారు. మిగతా మూడు వేళ్లు త్రిగుణాలను గ్రహించడానికి ఉపయోపడతాయి. విజ్ఞానం పొందడానికి, ఆహారం స్వీకరించడానికి, ఇతరులతో పోరాడి విజయం సాధించడానికి ఉపయోగపడతాయి. త్రిగుణాలను అధీనంలో తెచ్చుకుని, బ్రహ్మం గురించి తెలుసుకుని జీవితాన్ని సార్థకత చేసుకోవచ్చని చిన్ముద్ర వెనుక పరమార్థం. బ్రహ్మం గురించి తెలిస్తే అహంకారం మాయమవుతుంది. ఇదే జీవాత్మ పరమాత్మ సంగమం. దీని అంతిమ పరిణామం సంపూర్ణ జ్ఞాన సిద్ధి. త్రిగుణాలను అదుపులో ఉంచి, పరబ్రహ్మంతో ఐక్యం అయ్యేవాడికి జ్ఞాన ప్రాప్తి లభిస్తుంది. చిన్ముద్ర మనకు ఇదే విషయాన్ని తెలియజేస్తుంది. భగవానుని అనుగ్రహం పొందే మార్గం తెలిపే ముద్రగా దీనిని పేర్కొంటారు.

ఇక అయ్యప్పస్వామి ఎడమ చేయి పాదాలను చూపుతున్నట్లుగా ఉంటుంది. పరమాత్మలో జీవాత్మ లీనం కావాలంటే ముందు స్వామి పాదాలను శరణు కోరాలని అర్థం. అంటే స్వామిని త్రికరణ శుద్ధిగా నమ్మి పాదాల వద్ద శరణాగతి చేయడం వల్ల జీవాత్మకు పరమాత్మను చేరే సమర్థత కలుగుతుంది. ‘పట్టబంధనం’ అనే సూత్రం స్వామి మోకాళ్ల కింది నుంచి వాటిని ఉంటుంది. నిశ్చలమైన ఆ భంగిమలో కూర్చుని తనను నమ్మి వచ్చే భక్తుల కోర్కెలు తీర్చి వారిలో ఆధ్యాత్మిక చింత పెంపొందేలా చేస్తానంటూ ప్రసన్నమైన ముఖంతో స్వామి అభయమిస్తారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం తరపున

# పట్టు వస్త్రాల సమర్పణ



**విజయవాడ, అక్టోబర్ 11, (ఆంధ్రపత్రిక):** ఏడుకొండలపై కొలువై ఉన్న దేవ దేవుడు కలియుగ దైవం పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున శుక్రవారం కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి బి.దొరస్వామి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తోడుకొని వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, సిబ్బందికి ఇంద్రకీలాద్రి కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామరావు, ఉప కార్యనిర్వహణాధికారి రత్నరాజు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శాస్త్రి స్వాగతం పలికారు. వేద పండితులు మేళ తాళాలతో సాంప్రదాయ బద్దంగా అమ్మవారి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. అంతరాలయంలో మహిషాసుర మర్దని అలంకారంలో కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కళాబాయి, బిఎస్ ప్రియదర్శిని, బి.భరత్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమహిషాసుర మర్ధనిదేవిగా

# దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు

**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 11, (ఆంధ్రపత్రిక):** స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్ పి.సిసోడియా తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ పాలక కమిటీ వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. మహార్నవమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా.శ్రీనివాసరావు(పి.సి), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసు, బెవర సాయి సుధాకర్, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, తొత్తడి భరత్ కుమార్, పోతిన సాంబశివరావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మేము ఏ అధికారికి

# మామూళ్లు ఇవ్వలేదు

### - వార్తను ఖండించిన రేషన్ డీలర్లు



**బాపట్ల, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** మేము ఏ అధికారికి మామూళ్లు ఇవ్వలేదని బాపట్ల నియోజకవర్గ రేషన్ డీలర్లు అన్నారు. శుక్రవారం స్థానిక కోన కళా క్షేత్ర ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు.. ఒక దినపత్రికలో వచ్చిన వార్తను చదివాము. అందులో డీలర్లను పీల్చుకుంటున్న సి.ఎస్.డి.టీ ఓంకారాన్ని అన్న వార్త చదివిన తరువాత మనసు బాధ కలిగినది. ఆ వార్తను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. మిత్రులారా మా డీలర్లు ఇప్పుడు ఉన్న వ్యవస్థలో చాలీచాలని ఆదాయంతో ఇబ్బందులు పడుతున్నాము.కుటుంబాలను పోషించుకోవడం కూడా చాలా కష్టంగా ఉన్నది. మేము ఎవరికీ, ఏ అధికారికి మామూలు ఇవ్వడం లేదు, మమ్మల్ని ఎవరూ కూడా అడగడం లేదు అన్నారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు. చెరుకూరి వెంకటేశ్వరరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు. కె.రమేష్, సెక్రెటరీ. సి.హెచ్ ఆంజనేయులు, జి.దుర్గ, జిల్లా ముఖ్య సలహాదారులు. జి.వెంకటేశ్వర్లు, బాపట్ల రూరల్ ప్రెసిడెంట్. రామకోటేశ్వరరావు, సురేష్, పిట్టల వాని పాలెం ప్రెసిడెంట్. బాబి, వాలి ఆది నారాయణ, కర్లపాలెం మండలం. పరమానంద కుమార్, బి.వి సుబ్బయ్య, భర్తీపూడి రమేష్, నియోజకవర్గ డీలర్లు పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతో

# ఎంపీ కృష్ణ ప్రసాద్



**బాపట్ల,అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** న్యూఢిల్లీలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికై సదా పాటు పడుతున్న ఎంపీ కృష్ణ ప్రసాద్. ఎలాగైనా అందరినీ కలసి జిల్లాకు రావాల్సిన ప్రాజెక్టులు తీసుకొని రావడంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని ప్రతి శాఖకు చెందిన మంత్రులను, కీలక అధికారులను కలిశారు. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆ దిశలో కొన్ని పనులు సైతం ప్రారంభ దశకు చేరుకున్నాయి.

# దాళ్వా వరి సాగుకు అనుమతినివ్వాలి

### రైతు సంఘం నాయకులు



**బంటుమిల్లి.అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండల రైతు సంఘం సమావేశం బంటుమిల్లిలో కామ్రేడ్ గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో శ్రీమలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఈమధ్య చనిపోయిన నాయకులకు, వరద భీభత్సంలో చనిపోయిన మృతులకు సంతాపం రెండు నిమిషాలు ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీల్లో ఎంబీవీకే భవన్ విజయవాడలో వ్యవసాయ రంగ సమస్యల మీద జాతీయ సదస్సు, రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈ 2 రోజులు జరిగే సదస్సులకు రైతు సోదరులు, మిత్రులందరూ ఈ సదస్సును జయప్రదం చేయాలని, అలాగే ఆర్థిక సహాయం చేయాలని, భౌతికంగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**తీర్మానాలు:**

1.ఈ మధ్య సంభవించిన వరద ముంపుకు, భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు ఇంకనూ రావలసిన వారికి నష్టపరిహారం వెంటనే అందించాలని. 2.ఈ సంవత్సరం రబీ పంటకు బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వావరి సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, అలాగే నాణ్యమైన వరి విత్తనాలు పూర్తి సబ్సిడీతో రైతులు, కౌలు రైతులకు ఇవ్వాలని. 3.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్నదాతా సుఖీభవ పథకం కింద రైతులకు 20 వేల రూపాయలు ప్రస్తుత పరిస్థితుల్లో అందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతుసంఘ కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, జి.వీరబాబు గౌరిశెట్టి నారాయణరావు, జి.బాబురావు, సుంకర వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయ దశమి పండుగ

# శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**బాపట్ల అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** విజయ దశమి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలందరికీ హృదయపూర్వకశుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా జెసి ప్రఖర్ జైన్.విజయ దశమి పండుగ అనేది భక్తి శ్రద్దలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ అని, నవరాత్రి పండుగ సందర్భంగా, భక్తులు దుర్గా దేవి తొమ్మిది రూపాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారన్నారు. ఇది ధర్మం యొక్క ఆధిపత్యాన్ని చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుందనీ, విజయ దశమి పండుగ సందర్భంగా ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండుగా ఉండా లని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సిరిసం పదలతో తుల తూగాలని ఆకాంక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జెసి ప్రఖాన్ జైన్ తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు

# దసరా శుభాకాంక్షలు



### దసరా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు ,అక్టోబర్ 11(ఆంధ్రపత్రిక):** జిల్లా ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి మరియు దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగ జిల్లా ప్రజలందరికీ మేలు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# దుర్గమ్మని దర్శించుకున్న జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 11, (ఆంధ్రపత్రిక):** విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడలోని శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మ వారిని జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జనసేన నాయకులు రాజేశ్వరి,తిరుపతి అనూష,సాయి శరత్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న బొమ్ము రాంబాబు దంపతులు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** దసరా సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వున్న దుర్గమ్మ వారిని జనసేన 45వ డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి-రాంబాబు దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితుల ఆశీర్వచనలు అందుకున్నారు. ఈ సందర్భంగా బొమ్ము రాంబాబు, గోవిందలక్ష్మి మాట్లాడుతు ప్రజలందరూ దసరా పండుగని ఘనంగా జరుపు కోవాలని, ఆ దుర్గమ్మ దేవి ఆశీస్సులు ప్రజలపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామన్నారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియచేసారు. దసరా పండుగ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కూటమి ప్రభుత్వం భక్తులకు చక్కటి సౌకర్యాలు ఏర్పాటు చేసిందని కొనియాడారు.

## మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చిన

# బంటుమిల్లి కనకదుర్గమ్మ తల్లి



**బంటుమిల్లి,అక్టోబర్ 11, (ఆంధ్రపత్రిక):** దేవతలను, మునులను, ప్రజలను బాదిస్తున్న మహిషాసురుడు తనకు పురుషుల వల్ల మరణం లేదని విర్ర వీగుతున్న తరుణంలో మహాశక్తి మహా దుర్గగా మారి మహిషాసురుని వధించింది. దశరా ఉత్సవాల 9వ రోజున బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. తిరుపతికి చెందిన శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధరమల్లె శ్రీనాథ్, సీతామహాలక్ష్మి దంపతులు అమ్మవారి ఉభయ దాతలు. బంటుమిల్లి శ్రీకనక దుర్గమ్మ సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు పినతండ్రి కుమారుడు ఈసారి కనక దుర్గమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో భారీ అన్నదానం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు చెప్పారు. బంటుమిల్లి శ్రీ కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ జరిగి 35 ఏళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతామని అమ్మవారి సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు ప్రకటించారు.

# మహిషాసుర మర్ధినిగా అమ్మవారు



**నూజివీడు, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** 69వ దేవి శరన్నవరాత్రులు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏలూరు జిల్లా నూజివీడు పట్టణ నడిబొడ్డులో వేంచేసి ఉన్న శ్రీ కోట మహిషాసుర మర్దిని అమ్మవారు తొమ్మిదవ రోజు మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏదైనా కోరిక కోరితే తప్పకుండా అమ్మవారి తీరుస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం ఈ ఆలయం పూర్వం నూజివీడు జమీందారులచే నిర్మించబడినది అని పూర్వం శత్రురాజులు నూజివీడు ఆస్థానంపై దండయాత్రకు వస్తున్నప్పుడు అమ్మవారు జమీందారులకు సంకేతాలు ఇచ్చేదని చరిత్ర చెబుతుంది.

# చెడుపై గెలుపే దసరా..

### పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..



**నూజివీడు, అక్టోబరు 11,(ఆంధ్రపత్రిక):** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే విజయ దశమి వేడుకలను ఆనందోత్సాహాలతో ప్రజలంతా జరుపుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలకుల వైఫల్యాలు, అరాచకాలతో అవస్థలు పడిన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సాంత్వన చేకూరిం దని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అడుగులు వేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు.ఏలూరు పార్లమెంట్ నియోజ కవర్గం పరిధిలోని ప్రజలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆలపాటి గెలుపే లక్ష్యంగా

# కూటమి నేతలు పని చేయాలి

**బాపట్ల, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** రానున్న ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లా ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే ధ్యేయంగా పని చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శుక్రవారం టీడీపీ కార్యాలయంలో నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నత విద్య వంతులు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీలో దించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏయస్ రామకృష్ణ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కమిటీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ జనసేన నాయకులు తులసి కుమారి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తాని కొండ దయా బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి అందచేసి ఆత్మస్థైర్యాన్ని నింపడం

# అభినందనీయం

### సీనియర్ న్యాయవాది హరిదాస్ గౌరీ శంకర్

**తెనాలి అక్టోబర్ 11(ఆంధ్రపత్రిక):** అనారోగ్యానికి గురై కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న స్థానిక ఐతానగర్ చెందిన తెనాలి ఇస్సాక్ కు పట్టణానికి చెందిన యంగ్ జనరేషన్ టీం సభ్యులు తోపుడు బండిని అందజేశారు.శుక్రవారం ఐతానగర్‌లోని ఇస్సాక్ ఇంటి వద్ద యంగ్ జనరేషన్ టీం సభ్యులు ఇస్సాక్‌కు తోపుడు బండిని సాయం చేసి ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది హరిదాస్ గౌరీ శంకర్ మాట్లాడుతూ యంగ్ జనరేషన్ టీం స్థాపించిన వాటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ కుటుంబ పోషణ కు అవస్థలు పడుతున్న ఇస్సాక్ కు తోపుడు బండి అందచేసి ఆత్మస్థైర్యాన్ని నింపడం అభినందనీయమ న్నారు. రానున్న రోజుల్లో యంగ్ జనరేషన్ టీం సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. యంగ్ జనరేషన్ టీం అధ్యక్షులు సాదిక్ మాట్లాడుతూ ఐతానగర్‌కు చెందిన ఇస్సాక్ తమను సంప్రదించి బ్రతుకుతెరువు కోసం సాయం చేయమని అడగగా తోపుడు బండిని అందజేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి యంగ్ జనరేషన్ టీం సభ్యులు ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త

# రతన్ టాటా మృతికి సంతాపం



మైలవరం,(గొల్లపూడి), అక్టోబర్ 11: (ఆంధ్రపత్రిక): ప్రపంచ పారిశ్రామిక ధీరుడు, అత్యంత నిరాడంబరుడు, దేశం గర్వించదగ్గ ప్రముఖ వ్యాపారవేత్త, టాటా గ్రూప్స్ అధినేత, సమాజ సేవకులు, పద్మ విభూషణ్ దివంగత రతన్ టాటా మరణం పట్ల ఎన్డీఏ మహాకూటమి నాయ కులు సంతాపం తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్ల పూడిలోని దత్త కళ్యాణ మండపంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సంధర్భంగా స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుతో పాటు, మాజీ మంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా), జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, శాసనమండలి సభ్యులు, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహ నరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నేతలు, తదితరులు శుక్రవారం రతన్ టాటా మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారంతా కొద్దిసేపు మౌనం పాటించారు. రతన్ టాటా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించారు. ఆయన చేసిన సేవలను స్మరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ "అసా ధారణ నాయకులు రతన్ టాటా అని, టాటా గ్రూప్ నే కాకుండా దేశ రూపురేఖలను మార్చిన వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు. వినూత్నత, ప్రతిభ, ప్రత్యేకతలతో ఆయ న వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపించారనీ, సమాజ సేవలో తరించారనీ, నిరాడంబర జీవనాన్ని గడిపి ఎందరికో ఆదర్శం గా నిలిచారన్నారు. ఆయన జీవన విధానం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం.' అని పేర్కొన్నారు.



## ఆలపాటి రాజాను గెలిపించుకుందాం..

మైలవరం, (గొల్లపూడి), అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించుకుందామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండ లం గొల్లపూడిలోని దత్త కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పురస్కరించుకుని గొల్లపూడిలోని మైలవరం శాస నసభ్యుని కార్యాలయానికి విచ్చేసిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలప రిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా),కు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆలపాటి రాజాకి, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబుకి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురాం స్వాగతం పలికారు. ఈ మైలవరం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

తుఫాను వలన నష్టపోయిన బాధితులకు

# తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం డిమాండ్



మైలవరం, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):నీట మునిగిన పంటల నమోదులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అసలైన లబ్ధిదారులకు ఎన్యుమరేషన్ సక్రమంగా జరగలేదనీ, దీనితో లబ్ధిదారులకు నష్ట పరిహారం అందలేదనీ సిపిఎం నేతలు ఆరోపించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నేతల మాట్లాడుతూ గత నెలలో వచ్చిన తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి వరద బాధితులకు నష్టపరిహారం వెంటనే అందించాలని సిపిఎం పార్టీ మైలవరం మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడు తూ ఇటీవల సిపిఎం పార్టీ మండల మహాసభ మైలవరంలో జరిగిందని ఈ మహాసభలో స్థానిక సమస్యలపై, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింద న్నారు. చెరువులకు గండ్లు పడి నివాస గృహాల్లోకి వరద నీరు చేరిందని అలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండాలంటే చెరువు కట్టలను బలోపేతం చేయాల ని, చెరువుల నుండి జరుగుతున్న అక్రమ మట్టి తోలకాలను ఆపాలని, చంద్రగూ డెం గ్రామంలో మల్లె మార్కెట్ ఏర్పాటు చేయాలని, అసైన్ భూములను సాగు చేస్తున్న వారికి సాగు పట్టాలు ఇవ్వాలని, జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, యువత జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్న మాదకద్రవ్యాలు, గంజాయి నివారణకు చర్యలు చేపట్టాలని, నీటి నిల్వలు పెంచుకు నేందుకు మరుసు మల్లి పెద్ద చెరువు, పంగిడి చెరువు, గణపవరం చెరువులను రిజర్వాయర్లుగా ఏర్పాటు చేయాల ని, ఫారెస్ట్ భూములను సాగు చేస్తున్న సాగుదారులకు ఎఫ్ ఆర్ చట్టం కింద పట్టాలు ఇవ్వాలని బు డమేరు ముంపు నివారణకు మూడు కమిటీలు వేశారని ఆ కమిటీల సూచన లను వెంటనే అమలు చేయాలని ఈ మహాసభ తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావూరి రమేష్ బాబు, ఎస్ ఇసాక్, రావుల సుబ్బా రావులు పాల్గొన్నారు.

## డాక్టర్ శరణ్ ఆధునిక దంత వైద్యశాలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే గల్లా మాధవి







గుంటూరు,అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక): గుంటూరులోని శ్రీనివాసరావుపేట ఏడవ లైన్‌లో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ డి. జయ శరణ్ రెడ్డి ఎండీఎస్ స్థాపించిన డాక్టర్ శరణ్ దంత వైద్యశా లను ఈనెల 11వ తేదీన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా గల్లా మాధవి ప్రసంగిస్తూ ఎండీఎస్ చదివి రూట్ కెనాల్ చికిత్సలో అనుభవం గల డాక్టర్ జయ శరణ్ రెడ్డి ఆధునిక వైద్య పరికరాలతో నూతనంగా డాక్టర్ శరణ్ దంత వైద్యశాలను సామాన్య ప్రజలు, పేద వర్గాలు అధికంగా ఉన్న గుంటూరులోని శ్రీనివాసరావు పేటలో ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో దంతాలను పరిరక్షించుకోవడం అవస రం అన్నారు. శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణ రావు ప్రసంగిస్తూ ఇటీవల కాలంలో దంత వైద్యులు గణనీయంగా పెరుగుతున్నారని తెలిపారు. దంతాల పరిరక్షణలో ఆధునిక వైద్య పరికరాలు అందుబా టులోకి రావటం, ఆధునిక చికిత్స విధానాలతో సులభంగా, త్వరగా దంతాలకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించుకో గలుగుతున్నారన్నారు. డాక్టర్ శరణ్ దంత వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ బూసిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ యర్ర నాగేశ్వరరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ శరణ్ ప్రసంగిస్తూ సామాన్యులు, పేదలకు అందుబాటులో దంత వైద్యశాలను నిర్వహిస్తామని ఆధునిక వైద్య చికిత్సలు, వైద్య పరికరాలతో దంతాల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## టిటిడి ఆధ్వర్యంలో లక్ష కుంకుమ అర్చన



అద్దంకి/ జె..పంగులూరు అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మా ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఆశ్వీజ మాసం మనగుడి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మహర్ణవమి పర్వదినం పురస్క రించుకొని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ముప్ప వరం గ్రామం నందు లక్ష కుంకుమార్చన కార్యక్రమం స్థానిక అర్చక స్వాములచే నిర్వహించడమైనది షుమారు 100 మంది సువాసినులు ఈ కుంకుమర్చనలో పాల్గొన్నారు అందరికి ఉచితంగా పూజసామాగ్రి అమ్మవారి లక్ష్మీ రూపులు కంకణాలు అందించడమైనది అనంతరం మహిళలచే సామూహిక లలితా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ బాపట్ల పల్నాడు ప్రకాశం జిల్లాల కోఆర్డి నేటర్ చెన్నుపల్లి నాగేశ్వరావు పాల్గొని కార్యక్రమం విశేషాలు అందరికి చెప్పడం జరిగింది ఈ కార్యక్ర మంలో రావినూతల రామకృష్ణ నిర్వాహకులు ధూళిపాళ్ళ పార్వతీదేవి ఆలయం అర్చకులు మేనేజమెంట్ ట్రస్టీ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



పెదకూరపాడు, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):రాష్ట్రంలో మద్యం దుకాణాలకు టెండర్లు వేస్తున్న నేపథ్యంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.సుధాకర్ రెడ్డి ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రవి కుమార్ రెడ్డిలు శుక్రవారం పెదకూరపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణాల టెండర్ల విధానాన్ని పరిశీలించారు. పెదకూరపాడు అమరావతి మండలాల్లోని 10 మద్యం దుకాణాలకు దాఖలు చేసిన టెండర్లను గురించి సీఐ శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం ఏడు గంటలకు ఆఫ్లైన్ టెండర్లు సమయం ముగుస్తుందని వారు వివరించారు. ఆన్లైన్లో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని వివరించారు ఈనెల 14వ తేదీన దరఖాస్తుదారుల పేర్లతో నరసరావుపేటలో లాటరీలో సెలెక్ట్ చేయడం జరుగుతుందని వివరించారు. 16వ తేదీ నుంచి మద్యం షాపులను ప్రారంభించవచ్చని వారించారు. వారి వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ జి.సూర్యనారా యణ పెదకూరపాడు ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు పాల్గొన్నారు

## పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో

# 258 దరఖాస్తులు



పొన్నూరు, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక): పొన్నూ రు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాల కోసం 258 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సీఐ ఎం.రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో 83 పొన్నూరు రూరల్‌లో 38, కాకుమాను మండ లంలో 48, పెదనంది పాడు మండలంలో 88 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.

## కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: కాగిత



గూడూరు,అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక): పెడన నియోజకవర్గం గూడూరు మండలం కొకనారాయణపాలెం గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలంద రూ సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకోని అమ్మవారి ఆశీస్సులు తీసుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ కార్యక్రమంలో మహా కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ

# బాలికల దినోత్సవ ర్యాలీ



వేటపాలెం, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):మండల కాంప్లెక్స్ పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్స వం ర్యాలీ నిర్వహించారు. 'ఆడబిడ్డలను బతికిద్దాం ఆడబిడ్డలను చదివిద్దాం' అనే నినాదంతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని కే.ఉమా మాట్లాడుతూ గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్ అనే థీమ్‌తో బాలిక దినోత్సవం జరుగుతుందని, ఇప్పటికీ చాలాచోట్ల బాలికల హక్కులను నియంత్రణ చేసి వారి భవిష్యత్తును పరిమితం చేస్తున్నారన్నారు. ఆడపిల్లలు ఇంటికి కళ అని, వారి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలంటే చిన్ననాటి నుండి విద్యపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజ ర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు మంత్రి గొట్టిపాటి



అద్దంకి,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక): అద్దంకి నియోజకవర్గ ప్రజలందరికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు చేడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే పండుగ విజయదశమి అని ఈ విజయదశమి పండుగా ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలి అని సుఖ శాంతులతో అష్ట ఐశ్వరలతో ప్రజలందరు వర్ధిల్లాలి అని మంత్రి రవికుమార్ అకాంక్షించారు.

## బహిరంగంగా మద్యం సేవిస్తున్న

# వారిపై కేసు నమోదు

- ఎస్ఐ ఖాదర్ బాషా



అద్దంకి అక్టోబరు 11(ఆంధ్రపత్రిక): బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఖాదర్ భాష తెలిపారు. శుక్రవారం పోలీస్ పెట్రోలింగ్ భాగంగా పట్టణ శివారులోని వేలమూరి పాడు రోడ్ నందు బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఖాదర్ భాష తెలిపారు.

## దుర్గాదేవి పూజలో పాల్గొన్న

# ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దంపతులు

ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న ఎమ్మెల్యే కార్యాలయం



మైలవరం, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక): వరప్రదాయిని, శక్తిస్వరూపిణి, శ్రీ దుర్గాదేవి అమ్మవారికి విజయ వాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నేత్రపర్వంగా జరిగిన పూజల్లో మైలవరం శాసనస భ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ఆయన సతీమ ణి శిరీష పాల్గొన్నారు. దురాచారాలను, దుర్మార్గాలను, దుస్థితు లను రూపుమాపే శక్తిస్వరూపిణి దుర్గామాత. ఆశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమిగా మిక్కిలి శ్రేష్టమైన పర్వదినం అయిన శు క్రవారం దుర్గాస్వరూపిణిగా అమ్మవారిని అలంకరించి, షోడశో పచారాలతో ఆరాధించారు. అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుని కార్యాలయం ఆధ్యాత్మిక శోభ ను సంతరించుకుంది. భయానికి అసలైన విరుగుడు 'దుర్గాదేవి' నామస్మరణే. దుర్గాదేవిని ఆరాధించడం వలన సకల దుర్గతులు నశిస్తాయని భక్తుల విశ్వాసం. అమ్మవా రిని ఆరాధిస్తూ ఉండటం వలన దారిద్ర్యం, దుఃఖం నశించ డమే కాదు, భయం కూడా నివారించబడుతుంది. విజయం సిద్ధిస్తుం ది. సకల సంపదలతో పాటు ఆయురారోగ్యాలు చేకూరుతాయి. లోక కళ్యాణార్థం శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ పూజ కార్యక్ర మంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, పాల్గొన్నారు.

## భక్తితో చేసే అర్చన, నివేదనలను భగవంతుడు స్వీకరిస్తాడు



మచిలీపట్నం, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):స్థానిక అజాద్ రోడ్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 9వ రోజైన శుక్రవారం నగరేశ్వర స్వామికి ఏకాదశి రుద్రాభిషే కాలు, పార్వతీదేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సామూహిక కుంకుమార్చనలో సుమారు 140 మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం తాము తయారుచేసిన నైవేద్యాలను నివేదించారు. ఈ సందర్భంగా పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ భక్తితో చేసే అర్చనలను నివేదనలను భగవంతుడు తప్పక స్వీకరిస్తాడ న్నారు. రాత్రి విన్నకోట కోమలి భ్రమరాంబిక ఆలపించిన పాటలు యెండూరి పావని, జ్ఞానశ్రీ ప్రదర్శించిన నృత్యంశాలు ఆకట్టుకున్నాయి. పార్వతి దేవికి చేసిన మహిషాసుర మర్దిని, కన్యకాపరమే శ్వరికి చేసిన ధైర్యలక్ష్మి అలంకారాలు భక్తులను మైమరిపించాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయంతో

# దేవాలయాల పవిత్రత పెరిగింది

దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిపై హర్షం.....
బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి.వి.ఫణి కుమార్..



మచిలీపట్నం, అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):దేవాలయాల పవిత్రతను కాపాడాలనే నిర్ణయంతో సనాతన ధర్మాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయ మని, బ్రాహ్మణ సంఘ నాయకుడు పివి ఫణి కుమార్ అన్నారు. పూజలు, యజ్ఞ యాగాలు అక్కడ ఉండే సిద్ధాంతాలు పూజారులు కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో జరగాలని నిర్ణయించడం ఆనందదాయకంగా ఉందన్నారు. శుక్రవారం సిడింబి అగ్రహారంలో ఆయన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తో దేవాలయాల పవిత్రత పెరిగి అక్కడ ఉండే అర్చకులకు మనోధైర్యం కలిగి పూజలు, వ్రతాలు, ఉత్సవాలు ఊరేగింపులు జరపడానికి చక్కటి అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందుకు బ్రాహ్మణ సంఘాల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్‌కు, దేవాదాయ శాఖ మంత్రి, అన్నం రామనారాయణ రెడ్డి, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, ఇతర క్యాబినెట్ మంత్రి వర్గానికి బ్రాహ్మణ సంఘం తరపున పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలను ప్రక్షాళన చేయడంతో పాటు విధుల నిర్వహణలో అర్చకులదే తుది నిర్ణయమని ప్రభుత్వం స్పష్టం చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

# వరద బాధితులకు అపన్న హస్తంతో మేటి పశ్చిమగోదావరి జిల్లా ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి



**జిల్లా తరుపున రూ. 1,17,75,351 చెక్కును సిఎంకు అందించిన కలెక్టర్ -లక్షలాది రూపాయలు వెచ్చించి తొలివారం ఆహార పదార్థాల పంపిణీ -కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ, ప్రోత్సాహంతో విరాళాల వెల్లువ**

**అమరావతి,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొనసాగిన వరద సహాయక చర్యలకు అండదండలు అందించటంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు మేమున్నామంటూ తొలి వరుసలో నిలిచారు. ప్రభుత్వాధినేత పిలుపు మేరకు సేకరించిన విరాళాల మొత్తం రూ. 1,17,75,351లను శుక్రవారం అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడికి అందించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి కలెక్టర్ ఈ సందర్భంగా సిఎంకు వివరించారు. యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వరదల వేళ జిల్లా నుండి వారం రోజుల పాటు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ప్రజల అండదండలతో లక్షలాది రూపాయల విలువ కలిగిన ఆహార పదార్థాలను ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించామన్నారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత వరద బాధితులకు నిత్యవసరాలు, దుస్తులు, తదితర అవసరాలకు ఆర్థిక ప్రయోజనం అందచేయలన్న సిఎం పిలుపు మేరకు, అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించి విరాళాలు సేకరించామని తెలిపారు. ఈ క్రమంలో మంచి పనితీరును ప్రదర్శిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు కలెక్టర్ చదలవాడ నాగరాణిని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో డ్రొన్ సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా హస్తకళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన చంద్రబాబు చిత్రాన్ని బహూకరించారు.

విరాళాల వెల్లువ ఇలా : భీమవరం బివి రాజు విద్యాసంస్థలు అత్యధికంగా రూ. 25 లక్షలు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ రూ.11,76 904, రెవెన్యూ ఉద్యోగులు రూ.7,62,039 విరాళాన్ని అందించి గొప్పతనాన్ని చాటుకున్నారు.

రైతులకు అండగా నిలిచే సహకార సంఘాలు రూ.6,05, 053, స్వామి వివేకానంద సేవాసమితి, శ్రీ గోపికృష్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం హాస్పిటల్స్ యాజమాన్యం రూ.5 లక్షలు చొప్పున అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. మిలటరీ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన సమాఖ్య సంఘం, మోహన్ పెట్రోల్ బంక్ యజమాన్యం, చిన్నారులు వారు దాచుకున్న మొత్తాన్ని అందజేయడం, ఇలా ఒకరు, ఇద్దరు కాదు వేలాదిమంది వారి ఆపన్న హస్తం అందించారు. గొల్లలకోడేరు కు చెందిన సుమారు 80 సంవత్సరాల వయవృద్ధురాలు దాట్ల పరిపూర్ణావతి స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పదివేల రూపాయలు అందించడంలో అమె ఔదార్యం వెలకట్టలేనిదిగా నిలిచింది.

## రతన్ టాటాకి నివాళులు అర్పించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ



**సత్తెనపల్లి ,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక):** విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా .దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమ మే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయం. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరు. నిజాయితీని, నిస్వార్ధ పరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటా కి మరణం లేదు.ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరి స్తూనే ఉంటారు..రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీమంత్రి ,సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు న్యాయాధి బత్తుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన దసరా సంబరాలు...

### -ఆకట్టుకున్న బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు



**హిందూపురం, అక్టోబరు 11 ( ఆంధ్రపత్రిక ) :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గ పాపనాశశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం వేళలో ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. దసరా ఉత్సవాలు సాయంత్రం వేళలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ టి.ఎన్. చేతన్ విచ్చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. చిన్నారులు దుర్గామాత అవతారం లో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కనువిప్పు చేసే విధంగా నిర్వహించిన నృత్యాలు అలరింప చేశాయి. భరతనాట్యం, జానపద నృత్యాలు, ప్రత్యేకంగా దుర్గాదేవి నృత్యాలు సభికులను రంజింపజేశాయి. చిన్నారులు దుర్గాదేవి వేషధారణలో మహిషా మర్దని నృత్య ఘట్టం పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారులు నిర్వహించిన నృత్యాలకు జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, మండల టిడిపి కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు ఆర్' సూర్య ప్రకాష్, దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల వెంకటేశ్వర స్వామి దర్శనానికి తరలిరండి

### - ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్ కుమార్ రెడ్డి



**అమడగూరు,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామి తిరుమల అమావాస్య ఒక్కపొద్దులు 2వ శనివారం సందర్భంగా స్వామి వారి దర్శనానికి భక్తు లు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆల య అభివృద్ధి కమిటీ సభ్యులు చింతా శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు గోపిసెట్టి శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో మంచినీరు,భోజన సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోలేని భక్తులు తుమ్మల య్య కొండనే తిరుమల కొండగా భావించి ఇక్కడే తమ యొక్క మొక్కులు తీర్చుకొనే ఆనవాయితి గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నదని తెలిపారు. తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తమ మొక్క లు నెరవేరుతాయని ఇక్కడ భక్తుల నమ్మకం చాలామంది భక్తులు తమకు పెళ్లిళ్లు కావాలని,సంతానం కావాలని కోరుకుంటూ వస్తుంటారు అని అన్నారు. మన రాష్ట్రంతో పాటు కర్ణాటక రాష్ట్రంలో చిక్కబల్లాపూర్ బాగేపల్లి, పావగడ తదితర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని ఆలయ కమిటీ సభ్యులు కొట్టు అశ్వర్ధ కుమార్, కొట్టు రామాంజినేయులు, శ్రీనివాసులు,రామచంద్ర, ఈశ్వర్య, సరళమ్మ, ఉమాపతి రెడ్డి,పూజారి రమణ,తదితరులు తెలియజేశారు.

## పామాయిల్ రూ.110కే విక్రయించాలి

### రైతు బజార్లను తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్



**విజయవాడ, అక్టోబరు 11( ఆంధ్రపత్రిక):** ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ విజయవాడ నగరంలో ఆకస్మికంగా రెండు రైతు బజార్లను తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ గురునానక్ కాలనీ సహా, పంటకాలువ రోడ్ లో ఉన్న రైతు బజార్లను తనిఖీ వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారుల అడిగి సమాచారం తెలుసుకున్న మంత్రి పామాయిల్ లీటరు రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ ను రూ.124కు విక్రయించాలని, అదేవిధంగా అందరికీ కనబడేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయం ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలన్నారు. రాష్ట్రంలోని కోటి 49లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు సదుపాయం ఉండటంతో వారికి సబ్సిడీ ధరలపై వంట నూనె అందనుంది. రైతు బజార్ లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు ఏర్పాటు చేయించిన మంత్రి ప్రజలకు విక్రయించే ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించిన మంత్రి, నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేసిన మంత్రి

## ప్రభుత్వం మారినా పాలకుల పద్దతులు మారలేదు

### కొత్తసీసాలో పాత సారా చందాన మద్యం పాలసీ



**సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా ఇసుక - జమిలీ ఎన్నికలతో ఫెడరల్ వ్యవస్థకు భంగం - కాంగ్రెస్ అహంభావ వైఖరి హర్యానాలో ఓటమికి కారణం -సనాతన ధర్మం పేరుతో దేవుడిని రాజకీయాల్లోకి లాగడం సరికాదు -సమంతకు కొండా సురేఖ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి-ప్రత్యేక హోదా సాధనలో రాష్ట్ర పాలకులు విఫలం-విశాఖ ఉక్కుపై సీఎం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి-రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు వీలు లేకుండా సర్వీసు రోడ్లకు గోడల ఏర్పాటు సరికాదు-సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ**

**గూడూరు ,అక్టోబరు 11( ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం మారినా పాలకుల పద్దతులు మారలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. శుక్రవారం గూడూరులోని హోటల్ మహేంద్ర ఎలైట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పాలకుల్లో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా గడచిన అధ్యాయంలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరించడం సరికాదన్నారు. కేంద్రం ఇచ్చే అరకొర నిధులతో రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదన్నారు. ప్రత్యేక హోదా కోసం చంద్రబాబు కేంద్రంతో చర్చించాలన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ లో వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నారని, ఉద్దేశపూర్వకంగానే విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం విశాఖ ఉక్కు కర్మాగారం వద్దకొచ్చి బహిరంగంగానే ప్రైవేటీకరించమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నల్ల గడ్డం పాలన ముగిసి తెల్లగడ్డం అధికారంలోకి వచ్చారని, ప్రభుత్వం, గడ్డాలు మారినాయే తప్ప పాలకుల పద్దతుల్లో ఎటువంటి మార్పులేదన్నారు. మూడు నెలల్లోనే సమస్యలన్నీ పరిష్కరించేందుకు చంద్రబాబు వద్ద మాయలు, మంత్రాలూ, మంత్రదండం లేదని చమత్కరించారు. రాష్ట్రంలో మద్యం పాలసీ కొత్త సీసాలో పాత సారా చందాన ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం పేరుతో ఒక్కరే దోచుకోగా ఈ ప్రభుత్వం మద్యం పాలసీని వికేంద్రీకరించి ఎక్కువమంది దోచుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. కేవలం దరఖాస్తుల రూపంలో 3వేల కోట్ల రూపాయలు వసూలైతే మరి దాదాపు నాలుగు వేల మద్యం దుకాణాలతో మరెంత దోచుకుంటారని ప్రశ్నించారు. మద్యం ఈ పాలకులకు తినే వస్తువులా కనిపిస్తోందని, మద్యంతో ఒళ్లు గుల్లవుతుందని చెబుతున్నా ప్రభుత్వాలు మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా ఎందుకు మార్చుకుంటున్నారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇసుక ఉచితంగా అందిస్తామని ఇచ్చిన హామీని వంద రోజులు దాటినా ఎందుకు అమలుచేయలేకున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందని ద్రాక్షగా మారిందన్నారు. అదే సమయంలో టీడీపీ, వైసీపీ నాయకులకు, రెవెన్యూ అధికారులకు కల్పతరువైందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని, రైతులు రోడ్ల కోసం స్థలాలిస్తే సర్వీసు రోడ్లకు గోడలు నిర్మించి రైతులు పొలాల్లోకి వెళ్లకుండా చేయడం దారుణమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. స్వయంగా ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. కేంద్ర పాలకులతో చర్చిస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తకుండా ఢిల్లీ నుండి తిరిగి వచ్చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు దారివ్వని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సనాతన ధర్మం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. లడ్డూ వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చి మత విద్వేషాలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో సిట్ విచారణ చేస్తోందన్నారు. జగన్ పై కోపంతో తిరుమల లడ్డూ వివాదంలో దేవుడిపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంతో ఆర్ఎస్ఎస్ లాభపడిందన్నారు. ఆ విషయంపై రాజకీయ నాయకులు మౌనంగా ఉండడం అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు. పవన్ కల్యాణ్ చేగువేరా సిద్ధాంతాన్ని పక్కన పెట్టి సావర్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నాడన్నారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ బేషరతుగా సమంతకు క్షమాపణ చెప్పాలన్నారు.

కాంగ్రెస్ కు కేటీఆర్, కేసీఆర్ తో విభేదాలుంటే వారిని రాజకీయంగా ఢీకొనాలే తప్ప అమాయకులను రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు. దేశ రాజకీయాలను ప్రస్తావిస్తూ బీజేపీ ప్రయత్నిస్తున్న జమిలీ ఎన్నికలు దేశంలో ఫెడరల్ వ్యవస్థకు అఘాతం కలిగిస్తుందన్నారు. దీనిని మెజారిటీ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా బీజేపీ పాలకులు మాత్రం జమిలీ ఎన్నికల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హర్యానాలోనూ కాంగ్రెస్ గెలవాల్సిందన్నారు. అందరినీ కలుపుకుని వెళ్లే లౌక్యం లేకపోవడం, అహంభావ వైఖరి, ఆమ్ ఆద్మీ పార్టీ విడిగా పోటీచేయడం బీజేపీకి కలసివచ్చిన అంశాలన్నారు. కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోని పక్షంలో మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాల్లోనూ ఓటమి చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దేశ ప్రజలు బీజేపీ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, దేశంలో మంచి మార్పు రాబోతుందన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్ట్ ల కోసం సంప్రదించండి

### -డిసిసి అధ్యక్షులు ఎం. హెచ్.ఇనాయతుల్లా



**హిందూపురం, అక్టోబరు 11 ( ఆంధ్ర పత్రిక ) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భారత దేశ ప్రజలకు వందేళ్లకు పైగా సేవలందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందనీ భారతదేశంలో వివిధ మతాలు, భాషలు, ప్రాంతాలు సమన్వయం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వ మే ధ్యేయంగా పరిపాలిస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వైపు దేశ ప్రజలంతా అడుగులు వేస్తున్న శుభవేళ మన జిల్లాను, మన నియోజక వర్గాన్ని మనమే పటిష్టం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో శ్రీ సత్య సాయి జిల్లాలో వున్న వివిధ రకాల పదవులు పొందేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గొప్ప అవకాశం కల్పిస్తున్న తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశానుసారం శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా విజ్ఞప్తి మేరకు శ్రీసత్య సాయి జిల్లాలో గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియచేయడం జరిగింది. మీ మీ నియోజక వర్గం ఇంచార్జీలు, మండలాల ఇంచార్జిలుగా పదవులు పొందేందుకు సదవకాశం కల్పిస్తుందని అయన తెలిపారు. అదేవిధంగా నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు హిందూపురం పట్టణంలో వున్న శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లాను స్వయంగా సంప్రదించాలని కోరారు.

## 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

### -బిఐఎస్ రాష్ట డిప్యూటీ డైరెక్టర్ డి.వివేక్ వర్ధన్ రెడ్డి

**విజయవాడ,అక్టోబరు11(ఆంధ్రపత్రిక):** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) రాష్ట్ర కార్యాలయం అధ్వర్యంలోమ ఈనెల 14వ తేదీ శనివారం ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ , శాస్త్రవేత్త డి.వివేక్ వర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రపంచ ప్రమాణాల దినోత్సవం భాగంగా వినియోగదారుల్లో బిఐఎస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో నాణ్యత, ప్రమాణాల సంరక్షణగా బీఎస్ఐ తన సేవలను కొనసాగిస్తోందని వివరించారు. ఈ సంస్థ 1986లో ఏర్పాట్కెందని, అప్పటి నుంచి వినియోగ దారులకు అత్యంత సేవలను అందిస్తోందన్నారు. 2016-బీఐఎస్ చట్టం దీన్ని మరింత పటిష్టం చేసి..ఎలక్ట్రానిక్స్ నుంచి ఆభరణాల ఉత్పత్తుల కోసం ప్రమాణా లను రూపొందించడంతో కీలకంగా నిలిచిందన్నారు. ఆయా ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా, బీఐఎస్ మార్గదర్శకాలను రూపొందించిందని తెలిపారు. నిత్యం పరిశ్రమలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తూ..విభిన్న రంగాలలో ప్రమాణాలను అభివృద్ధి చేస్తోందన్నారు. దేశ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. ఆయా ఆభరణాలు, ఉత్పత్తులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే..దానికి అనుగుణంగా వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకుగాను ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలు, స్థిరమైన పారిశ్రామిక రంగానికి మెరుగైన ప్రమాణాలు దోహదపడేలా బిఐఎస్ ప్రధాన దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఈ ప్రపంచ ప్రమాణాల దినోత్సవంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులకు బిఐఎస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించనున్నట్లు వివేక్ వర్ధన్ రెడ్డి తెలిపారు.

## టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్




**విజయవాడ,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక):** టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం), అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నా యి. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరై డర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, ఈనెల 31 వరకు భారతదేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోంది.

## ఈనెల 15న హ్యుందయ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రారంభం

**గుంటూరు,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక):** ఈనెల 15న హ్యుందయ్ మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, 14వ తేదీన ఉంటుంది. బిడ్, ఆఫర్ ముగింపు ఈనెల 17న ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం సీవై2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న హ్యుందయ్ మోటర్ గ్రూప్‌లో హ్యుందయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది. ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 1,865 నుంచి రూ. 1,960 వరకు ఉంటుంది. కనీసం ఏడు ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత ఏడు ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ యొక్క షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయబడతాయి.

## సి.పి.ఐ పార్టీలో 60 కుటుంబాలుచేరిక

**బి.మఠం.రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషిచేయాలి-తెలుగుగంగకుడిఎడమకాలువపనులుపూర్తి చేసి బ్రహ్మా సాగర్ ద్వారా మండలంలోని ప్రతిఎకరాకుసాగునీరు అందివ్వాలి-సిపిఐజిల్లాకార్యదర్శి గాలి చంద్ర**





**బ్రహ్మంగారి మఠం ,అక్టోబరు 11(ఆంధ్రపత్రిక):** భీమఠం మండలంలో వివిధ గ్రామాల నుండి భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ బ్రహ్మంగారి మఠం మండల సమితి ఆధ్వర్యలో సిపిఐ పార్టీలో పెద్ద ఎత్తున చేరడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి.చంద్ర మాట్లాడుతూ భీమఠం మండలంలో పెద్ద ఎత్తున భూ అవినీతి జరిగిందని. రాత్రికి రాత్రి వందల ఎకరాలు ఆన్లైన్ అవుతూ రికార్డులు మారుతున్నాయని మండలం లో భూమిలేని నిరుపేదలకు రెండు ఎకరాల భూమి ఇవ్వడానికి రెవెన్యూ అధికారులకు సమయం ఉండదని ఆయన అన్నారు, రాబోవు రోజులలో మండలంలోని ప్రతి పేదవాడికి రెండు ఎకరాల భూమి రెండు సెంట్లు ఇంటి జాగా ఇచ్చేంతవరకుపోరాటాలు నిర్వహిస్తామని ఆయనఅన్నారు. మండలంలో జరిగిన భూ అవినీతిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని,లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.బ్రహ్మ సాగర్ కుడి కాలువ ఎడమ కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్, బాదుల్లా, మైదుకూరు ఏరియా కార్యవర్గ సభ్యులు శివరాం షావలి రైతు సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్ సిపిఐ బద్వేలు పట్టణ కార్యదర్శి బాలు, భీ.మఠం మండల కార్యదర్శి హృదయనాథ్, విశాలాంధ్ర సీనియర్ పాత్రికేయులు నారాయణ లు పాల్గొన్నారు.సిపిఐ లో 60 కుటుంబాలు చేరిక:-చేరిన వారిలో పెద్దుల్లపల్లి,ప్రభాకర్, కె.లక్ష్మీనారా యణ,చేజర్ల రవి,ఓబులపతి నాయుడు,శీను నాయుడు,జానయ్య మల్లేష్,జి.విజయ్ చంద్ర జి.రాజు, సుజన్కుమార్, గోవర్ధన్ప్రవీణు,ఓబులేసు,బాలఓబయ్య పెద్ద ఎత్తున మండలంలోని అన్నిగ్రామాలయువకులు పాల్గొన్నారు.

## అశ్వ వాహన సేవలో భక్తులను విశేషంగా ఆకర్షించిన

# మట్కి, బంగ్రా కళా నృత్యాలు









**తిరుపతి, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అశ్వ వాహన సేవలో టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టు ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి 20 కళా బృందాలు, 528 మంది కళాకారులు పాల్గొన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశా లకు చెందిన విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్యా లు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వెంకట కృష్ణ బృందం ప్రదర్శించిన జానపద నృత్యం,శ్రీకాకుళానికి చెందిన వి.మనీష బృందం ప్రదర్శించిన పంజాబ్ బంగ్రా నృత్యం, తిరుపతికి చెందిన కార్తిక్ నాయక్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం విశేషంగా ఆకర్షించింది. మదనపల్లికి చెందిన ఎల్. వెంకట రమణ బృందం ప్రదర్శించిన పిల్లనగ్రోవి నృత్యం, తమిళనాడుకు చెందిన తల్కావతి బృందం ప్రదర్శించిన భరతనాట్యం, రాజస్థానుకు చెందిన మయాంక్ తివారీ బృందం ప్రదర్శించిన దాండియా నృత్యం, రాజస్థానుకు చెందిన రూప్ సింగ్ బృందం ప్రదర్శించిన మట్కి కళా విశేషం, మంత్రాలయంకు చెందిన వాజిరాజ్ బృందం ప్రదర్శించిన భజన సంకీర్తన, రాజమండ్రికి చెందిన రోహిణి కుమార్ బృందం ప్రదర్శించిన డప్పు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎ.లక్ష్మీ బృందం ప్రదర్శించిన కోలాటం, రాయచోటికి చెందిన వై.మల్లిఖార్జున బృందం,తిరుపతికి చెందిన ప్రసన్న కుమారి బృందం, తిరుమలకు చెందిన డి. శ్రీనివాసులు బృందం, కావలికి చెందిన పి.అలేక్య బృందాలు ప్రదర్శించిన కోలాటాలు తిరుపతికి చెందిన డాక్టర్ మురళీ కృష్ణ బృందం ప్రదర్శించిన దశావతారాలు రూపకం భక్తులను పరవసింపచేశాయి.

## ఆర్టీసీ డిపోలో ఆయుధ పూజ



**ఎమ్మిగనూరు, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక)** దసరా శరన్నవ రాత్రి మహోత్సవం సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆయుధపూజ నిర్వహించినట్లు డిపో మేనేజర్ అమర్నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆయుధ పూజ అనేది వ్యవసాయ ఉపకరణాలు యంత్రాలు వాహనాలు కంప్యూటర్లు వంటి ప్రజల జీవితంలో అంతర్భాగమైన పరికరాలు సాధనలను పూజించటానికి అంకితం చేయబడిందన్నారు. ప్రజలు తమ పని ముట్లను శుభ్రం చేసి అలంకరిస్తారు వారి శ్రేయస్సు వారి పనిలో విజయం కోసం దైవిక ఆశీర్వాదాలు కోరుతూ వాటికి పూజ చేస్తారు. ఈ రోజు అమ్మవారు మహిషాసురుడిని అంతం చేసి మహిషాసురమర్ధిని గా నామాన్ని స్థిరం చేసుకుంది. దుష్ట శిక్షణ శిక్ష రక్షణ చేసి శాంతి స్వరూపిణి ఆ అమ్మవారిని ఏపీఎస్ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులంతా పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ డిపోలో ఎటువంటి దుష్టశక్తి రాకుండా ఉండుటకు ఎమ్మిగనూరు డిపో బస్సులు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని డిపో అభివృద్ధి చెంది లాభాల బాటలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగన్న, మహేశ్వర్ రెడ్డి, కే.కే., ప్రసాద్, శరణప్ప, ఎం ఎల్ రెడ్డి, సురేష్ బాబు, బజార్ అప్ప, నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, సహాయ కార్యదర్శి మదార్ సబ్, ముస్లిం మైనారిటీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పీఎం భాషా, షఫీ ఉల్లా, ఎలక్ట్రీషన్ ఉస్మాన్, శారద, మరియు భారతమ్మ పాల్గొన్నారు.

## రతన స్ఫూర్తితో ముందుకు నడవాలి

### రతన్ టాటాకు నివాళులు



**ఎమ్మిగనూరు, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** తన సంపాదనలో అరువై ఏడు శాతం సమాజ సేవలకు అందించే అరుదైన వ్యక్తి రతన టాటా ఆయన స్ఫూర్తితో ముందుకు నడవాలని వేదాస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో సోమప్ప సర్కిల్లో ఏర్పాటు చేసిన రతన టాటా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె. సునీల్ కుమార్ మాట్లాడుతూ స్నేహశీలత్వం మూగబోయింది. కార్పొరేట్ సేవా రంగం ఒక పితామహుణ్ణి కోల్పోయిందన్నారు . కట్టె కాలేదాకా నిలువెత్తు నిండిన మన భారత రత్నమైన రతనుడి రాట్నం ఆగిపోయింది. గత రెండున్నర దశాబ్దాలకి పైగా సేవే మార్గంగా వేదాస్ స్వచ్ఛంద సంస్థలు అనేక రాష్ట్రాల్లో నిరాడంబరంగా చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్పొరేట్ సామాజిక రంగం ఒక విప్లవ పితామహుడిని కోల్పోయిందన్నారు. పేదవాడి కలగా వున్నకారును కేవలం లక్ష రూపాయల్లోనే నానో కారుగా తెచ్చిన ఘనత కేవలం ఒక్క టాటాకు మాత్రమే దక్కిందన్నారు.అన్ని కార్పొరేట్ సంస్థలు ఇలాగే సామాజిక సేవను ఒక భాద్యతగా భావిస్తే పేదరికం లేని సమాజాన్ని చూడొచ్చని రతన్ టాటా ఆయన సేవలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాప్ నెట్ ఛైర్మెన్ మాచాని వెంకటే ష్, ఎంపీపీ కేశన్న, ప్రియా స్వచ్ఛంద సంస్థ ఛైర్మెన్ షఫీఉల్లా, హై కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్, ఎల్ ఐ సి అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు వేదాస్ అధ్యక్షులు ఎస్. ప్రభాకర్, సోమేశ్,సినిమా డిస్ట్రిబ్యూటర్ భరత్ సాగర్,సందీప్ కుమార్,నజీర్ పాల్గొన్నారు.

## కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన 350 మంది



**పాలసముద్రం, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పాలసముద్రం మండల కేంద్రంలోని తెలుగుదేశం కార్యకర్తలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే కాలినడక మార్గం ద్వారా తిరుమలలోని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి బయలుదేరిన సుమారు 350 మందితో కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు

## అగ్రిసెట్లో మెరిసిన ఆణి ముత్యం లక్ష్మీ భవ్యశ్రీ



**ఖాజీపేట, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన ఖాజీపేట లోని బి తిప్పాయపల్లె గ్రామానికి చెందిన వై.చంద్ర ఓబుల్ రెడ్డి వై.నాగ లక్షుమ్మ దంప తుల కు జన్మించిన లక్ష్మీ భవ్య శ్రీ ఆమె అగ్రి సెట్ 2024 ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 28 వ ర్యాంకు సాధించింది. ఈ ర్యాంకు సాధించడంతో ఆమె తల్లి దండ్రులు ఆ నందాన్ని సంతోషాన్ని వ్యక్త పరిచారని లక్ష్మీ భవ్య శ్రీ పేర్కొన్నారు వివరాల్లోకి వెళితే భవ్య శ్రీ మైదు కూరు పట్టణంలోని మాంటిస్సోరి హై స్కూల్ లో పదవ తరగతి చదివి అగ్రికల్చర్ డిప్లొమా కోర్సు నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో చదివిందని ఆమె తెలిపారు.

అనంతరం అగ్రికల్చర్ బీఎస్సీ ప్రవేశాల కోసం ఆగస్టు 27 2024 తారీకున ప్రవేశ పరీక్షల్లో లక్ష్మిభవ్య శ్రీ (HT NO:40188111142) రాష్ట్ర స్థాయి లో 28వ ర్యాంకు సాధించింది లక్ష్మి భవ్య శ్రీ ఈ ర్యాంకు సాధించడం తో ఆమె తల్లిదండ్రులు బంధు మిత్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పాపికొండల పర్యాటన పునః ప్రారంభం...!



**వి.ఆర్.పురం,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** ప్రతి వర్షాకాలం కు నిలిచిపోయే పాపికొండల పర్యటన విజయదశమి రోజున జిల్లా కలెక్టర్ అనుమతుల తో ప్రారంభం కానున్నాయి. పాపికొండలలో సందర్శ కుల సందడి మొదలు కానుంది. పాపికొండల బోట్ యూనియన్ సభ్యులు మాదిరెడ్డి సత్తిబాబు వాళ్ల రంగారెడ్డి సూర్య ప్రకాష్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐటీడీఏ పిఓ రేపు పర్యటన బోటు లను ప్రారంభం చేస్తారని మూడు నెలలుగా నిలిచిపోయిన పాపికొండలు టూరిజం ప్రారంభం అయిందని టూరిజం యూనియన్ సభ్యులు తెలియజేశారు. శుక్రవారం రేకపల్లి బోటు టూరిజం కార్యాలయం లో కమిటీ సభ్యులు మాదిరెడ్డి సత్తిబాబు వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ పర్యాట క రంగంలో పాపికొండలు అత్యంత ఆహ్లాదకరమైన అనుభూతిని ఇచ్చే ఒక విహారయాత్రాన్ని అన్నారు. నాలుగు నెలలుగా ఆగిపోయిన టూరిజం నేటి నుండి ప్రారంభమవ్వటం సంతోషంగా ఉందని వారన్నారు మొత్తం 21 బోట్లు ఉన్నాయని అందులో 9 బోట్లకు పర్యాటకానమతులు వచ్చాయని మిగిలిన వాటికి కూడా కొద్ది రోజుల్లో అనుమతులు వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు. రేపటి నుంచి పర్యాటకులు ఆన్లైన్ ద్వారా లేదా ఏజెంట్ల ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకుని పాపికొండలు పర్యటించవచ్చునని అన్నారు. రేపటినుండి మయూరి రామ రెండు బోర్డులు ద్వారా ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతూరు ఏఎస్పి, చింతూరు ఐటిడిఏ పి.వో విచ్చేస్తున్నారని వారి ద్వారా పర్యటన పునః ప్రారంభం జరుగుతుందని వారు అన్నారు.. పాపికొండల పర్యటన సహజ మైన అందాలతో గోదావరి సోయగాల తో ప్రకృతి ప్రేమికులు ఆనందించే ఈ గోదారి తల్లి అందాలలో పర్యటించి తమ జీవితంలో చక్కటి అనుభూతి గా మలచు కోవాలని వారు కోరుతున్నారు .

## హత్య కేసులో నిండుతుడు అరెస్టు

### - కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ వి.రత్న




**పుట్టపర్తి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** అనుమానస్పద హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కేసు వివరాలను వెల్లడించారు.అమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామ సమీపంలో జరిగిన ఒంటరి మహిళ హత్య కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పుట్టపర్తి కదిరి డిఎస్పీలు విజయ్ కుమార్,శివ నారాయణస్వామి లతో కలసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.పెనుగొండ టౌన్ కు చెందిన లేట్ నాగభూషణం భార్య బోయ రామలక్ష్మి ప్రస్తుతం అమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామ సమీపంలోని ఏఎస్ఐ క్రిష్ణమూర్తికి చెందిన మామిడితోటలో తోటమాలిగా పనిచేస్తూ హత్య గావించబడిందని,హత్య చేసిన ముద్దాయి ఓడిచెరువు మండలం వేమారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సంజీవప్ప కుమారుడు డి.అంజినేయులు ను పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలు బోయ రామలక్ష్మిని గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా ముఖము పైన,నుదిటి పైన మరియు ముక్కు పైన కొట్టి తీవ్రరక్త గాయలు కలుగజేసి తోటలో మంచంపైన పడిచనిపోయినదని,మృతురాలు కొడుకు అయిన పురుషోత్తం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు నేరస్థలములో ఎలాంటి ఆధారాలు లభించలేదని,ఫిర్యాదు దారులు ఎవరికైనా అనుమానం వ్యక్తం చేయకపోగా,ఎస్పి సూచనల మేరకు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అనుమానితుడు అంజినేయులును అదుపు లోనికి తీసుకొని విచారించగా అతడు నేరం అంగీకరించాడు. మృతురాలు నిందితుడు ఇద్దరు ఒకరినొ కరు పరిచయస్తులు నిందితుడు మామిడితోటలో పని చేస్తూ ఉండేవాడని,అతనిని అక్కడ పనిచేయకుండా మాన్పించి మృతు రాలు రామలక్ష్మి పనిలో చేరిందని కక్షతో ముద్దాయి మృతురాలిని చంపేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తూ 6వ తేదీ రాత్రి సుమారు 8:00 గంటల ప్రాంతంలో మృతురాలు నిందితుడికి ఫోన్ చేసి మద్యం తాగాలని ఉందని,తీసుకొనిరా అని చెప్పగా నిందితుడు ఇదే అవకాశం అనుకోని మద్యం తెసుకొని తోట వద్దకు వచ్చి ఒకసారి ఇద్దరు కలసి మద్యం సేవించారు. తరువాత ముదాయి మృతురాలిని ఇష్టం వచ్చినట్లు కొట్టి తిట్టి,తిరిగి ఇద్దరు కలసి కూర్చొని మద్యం తాగుదామని ముద్దాయి మందులో నీళ్ళు కలుపమని మృతురాలికి చెప్పగా, మృతురాలు మందు గ్లాసులో నీల్లకు బదులు తన యూరిన్ కలిపేది చూసి,మృతురాలితో గొడవ పెట్టుకొని,గతంలో ఉన్న పాత కక్షలతో ముద్దాయి చెలిక పారాతో మృతురాలు నుదురు, ముక్కు పైన కొట్టి తీవ్ర రక్తగాయలు కలుగజేసి మృతురాలును రేకుల షెడ్ లో ఉన్న మంచంపైన పడవేసి అక్కడికక్కడే చంపి నట్లు ముద్దాయి ఒప్పుకున్నాడు అని అన్నారు.ముద్దాయిని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన పుట్టపర్తి సీఐ ఏ.సునీత, అమడగూరు మండల యస్ఐ ఏ.వెంకటనారాయణ, ఎస్బి వారిని అభినందించడంతో పాటు సిబ్బంది విజయ్ కుమా ర్, సూర్యనారాయణ,జబీవుల్ల,రవి లకు నగదు రివార్డ్స్ ను అందజేశారు.విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు డిఎస్పీలు విజయ్ కుమార్,శివ నారాయణ స్వామి,సీఐ సునీత,ఎస్బి సీఐ బాలసుబ్రమణ్యం రెడ్డి,అమడుగూరు యస్ఐ వెంకటనారాయణ, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.



దుర్గా శరన్నవరాత్రులు తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి (మహర్నవమి) అలంకృత అమ్మవారిని సినీ నటి అనన్య నాగళ్ళ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి పై రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు మంచి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



దుర్గా శరన్నవరాత్రులు తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి (మహర్నవమి) అలంకృత అమ్మవారిని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

# టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా నోయల్ టాటా

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. ట్రెంట్,వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కే అత్యధికంగా 66 శాతం వాటా ఉంది. అందువల్ల టాటా ట్రస్ట్‌కు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటి వరకు టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించిన్పటికీ.. నోయల్ టా టాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

# రష్యా-ఇరాన్ అధ్యక్షుల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

మేరకు రష్యాకు చెందిన పలు మీడియా కథనాలు వెల్లడించాయి.ఇటు, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే.. అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో ఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం. 18వ శతాబ్దానికి చెందిన కవి మాగ్జిమ్‌గూలీ పైరగీ 300వ జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో భాగంగా వీరు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్- ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలు, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులపైనా చర్చించనున్నట్లు ఆ దేశ మీడియా కథనాల సారాంశం. ఇదే విషయాన్ని ఇరాన్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా నుంచి ఇరాన్ సైనిక పరమైన అంశాలు చర్చకు రానున్నాయి. రష్యాకు చెందిన ఎస్‌యూ-35 యుద్ధవిమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్- 400 వంటి వాటిని ఇరాన్ కోరుతున్నట్లు పలు కథనాలు పేర్కొన్నాయి.ఇటీవల రష్యా విదేశాంగ మంత్రి ఇరాన్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. యుద్ధాల నేపథ్యంలో ఇరుదేశాలు తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. ఇటీవల ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మాట్లాడుతూ.. ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని తాము విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం తమపై ఆంక్షలు విధించిందని, వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసిందని విమర్శలు చేశారు. తాము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటున్నామని అందులోభాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నామని వ్యాఖ్యానించారు.

# పవన్ పేరుతో బెదిరింపులు..

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కాకినాడ అటవీశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్‌రెడ్డి.. మైనింగ్ వాహనాల విషయంలో కొన్ని రకాల ఆంక్షలు విధించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన పేషీలోని ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి పేర్లు చెప్పి.. మైనింగ్, అటవీశాఖ అధికారులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎంకు పలు ఫిర్యాదులు అందాయి. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ విచారణకు ఆదేశించారు.

# ఎపి సర్కార్‌కు కాసుల పంట

(మొదటిపేజీ తరువాయి)

సంపాదించింది. ఇవాళ్టితో మద్యం షాపుల టెండర్ల ప్రక్రియ పూర్తి కానుం ది.ఈ నెల 14న మద్యం షాపుల కోసం వేలం నిర్వహిస్తారు. దీంతో టెండర్ల దశలోనే రూ.1300 కోట్లు సంపాదిస్తే ఇక వేలంలో ఎన్ని వేల కోట్లు సంపాదించబోతున్నారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది.ఈసారి ఏపీలో మద్యం షాపులకు ఎక్కడా లేని డిమాండ్ నెలకొంది. రాష్ట్రంలో కొత్త మద్యం విధానం అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం.. మద్యం షాపుల లైసెన్స్ ల కోసం టెండర్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ నెల 1న ప్రారంభించిన దరఖాస్తుల ప్రక్రియ ఇవాళ సాయంత్రం ముగియనుంది. సాయంత్రం 7 గంటల వరకూ ఆన్ లైన్ లో టెండర్ దరఖాస్తులు సమర్పించేందుకు వీలుందని అధికారులు ప్రకటించారు.ఇప్పటివరకూ 3396 మద్యం షాపుల టెండర్ల కోసం 65424 దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ సాయంత్రం గడువు ముగిసిన తర్వాత వీటి సంఖ్య మరింత పెరగనుంది. ఇప్పటికే వీటి ద్వారా రూ.1300 కోట్లు ఆర్జించిన ప్రభుత్వం.. ఇవాళ రాత్రి కల్లా మరింత ఆదాయం సంపాదించబోతోంది. రాత్రి 7 గంటల కల్లా క్యూలైన్ లో ఉన్న వారికి మాత్రమే టెండర్ దరఖాస్తు దాఖలుకు అవకాశం కల్పించనున్నారు. ఈసారి ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా దరఖాస్తులు వచ్చాయి.వాస్తవానికి రాష్ట్రంలో మద్యం షాపుల లైసెన్స్ ల కోసం ఈ నెల 10 వరకే దరఖాస్తుల గడువు ఉంది. 11న మద్యం షాపుల టెండర్ల వేలం నిర్వహించి 12 నుంచి కొత్త విధానం అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావించింది. కానీ అనూహ్యంగా పెరిగిన డిమాండ్ తో టెండర్ల దాఖలు గడువును ఇవాళ్టి వరకూ పెంచడంతో పాటు వేలం తేదీనీ 14కు మార్చింది.

# ఎపికి మరో తుఫాను!

**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనతో రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది క్రమంగా అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది.. అది ఈ నెల 13 నుంచి 15 మధ్య వాయు గుండంగా రూపాంతరం చెంది, ఈ నెల 17 నాటికి ఏపీ సమీపంలోనే తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అల్ప పీడనం క్రమేణా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో దక్షిణ కోస్తా ? ఉత్తర తమిళనాడు మధ్య తీరం తాకవచ్చని అంచనా వేస్తున్నారు. అల్ప పీడనం ఏర్పడిన తరువాత దీని కదలిక పైన పూర్తి స్పష్టత వస్తుందని వెల్లడించారు. అల్పపీడనం తీవ్ర వాయు గుండంగా బలపడి, ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో ఏపీలోకి దక్షిణ కోస్తా ప్రాంతంలో పాటుగా ఉత్తర తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రధానంగా ఏపీలోని గోదావరి జిల్లాలతో పాటుగా సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనాగా వెల్లడించింది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటుగా కఅష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, వైయస్ఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది.తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. కర్నాటక, గోవా తీరాలకు సమీపంలో కేంద్రీకఅతమై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ రెండు లేదా మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలో వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.

# 16న ఎపి కేబినెట్ సమావేశం..!

(మొదటిపేజీ తరువాయి)

విధానం అమలు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి అంశాలపై చర్చించనున్నారు. అంతేకాకుండా..స్వర్ణకారుల కార్పోరేషన్ ఏర్పాటుపై చర్చించి కేబినెట్ ఆమోదం తెలపనుంది. మరోవైపు.. దేవాలయ పాలక మండళ్లల్లో ఇద్దరు బ్రహ్మణులకు తప్పనిసరిగా చోటు కల్పిస్తూ కేబినెట్లో చర్చించే అవకాశం ఉంది. పోలవరం, అమరావతి నిర్మాణాల పైన కూడా కెబినెట్లో ప్రస్తావించే అవకాశం ఉంది.

# పాలనలో వేగం పెంచేలా నిర్ణయాలు

## పాలసీలు రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు

**అమరావతి,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** పాలనలో వేగం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను విభజించి పరిష్కారంపై ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. మొత్తంగా 49 అంశాల్లో ఆర్థికేతర సమస్యలను అధికారులు గుర్తించారు. ఆర్థిక పురోగతిలో భాగంగా 24 పాలసీలు రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రాభివృద్ధి, విజన్ డాక్యుమెంట్లు, గ్రోత్ పాలసీలో భాగంగా విధాన పత్రాల రూపకల్పన చేయనుంది. ఈ మేరకు ఆర్థికేతర అంశాల పరిష్కారం, పాలసీల రూపకల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 30లోగా తీసుకున్న చర్యలు, పాలసీల రూపకల్పన వివరాలను సమర్పించాలని సీఎస్ ఆదేశించారు. వచ్చే కేబినెట్ భేటీలో ఆర్థికేతర అంశాల పరిష్కారం, విధానాల రూపకల్పనపై చర్చ ఉంటుందని సీఎస్ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

# ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

- 2 గంటలుగా గాల్లోనే చక్కర్లు..
- చివరకు సురక్షితంగా ల్యాండైన విమానం




**న్యూఢిల్లీ,అక్టోబరు 11 :** ఎయిర్ ఇండియా విమానం గాల్లో ఉండగా సాంకేతిక సమస్యను గుర్తించిన పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించారు. హైడ్రాలిక్ వ్యవస్థ పనిచేయడం లేదంటూ తిరుచ్చి విమానాశ్రయాన్ని అప్రమత్తం చేశారు పైలట్లు.తమిళనాడులోని తిరుచ్చి మీదుగా వెళున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో తిరుచ్చి విమానాశ్రయంలో సురక్షిత ల్యాండింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ల్యాండింగ్‌కు అరగంట సమయం పట్టనుందని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. దీంతో ఆ విమానం ల్యాండింగ్ పై ఉత్కంఠ నెలకొంది. కాగా, రెండు గంటల నుంచి ఎయిరిండియా విమానం గాల్లోనే చక్కర్లు కొడుతుండటం గమనార్హం.అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ల్యాండింగ్ కావాలంటే అందులో ఉన్న ఇంధనం నిర్దేశిత స్థాయి వరకు తగ్గాల్సి ఉంటుంది. అప్పుడు విమానం ల్యాండింగ్ చేసే వీలుంటుంది. ఈ నేపథ్యంలో సురక్షిత ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తున్నారు పైలట్లు. దాదాపు రెండు గంటల నుంచి గాల్లోనే తిప్పారు.మరోవైపు, తిరుచ్చి విమానాశ్రయానికి 20 వరకు అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చేరుకున్నాయి. పెద్ద మొత్తంలో భద్రతా దళాలు, సహాయక సిబ్బంది కూడా చేరుకున్నారు. కాగా, రెండు గంటలుగా గాల్లోనే తిరిగిన ఎయిర్ ఇండియా విమానం చివరకు తిరుచ్చి విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండైనట్లు తెలిసింది. దీంతో ప్రయాణికులు, సిబ్బంది అంతా ఊపిరిపీల్చుకున్నారు.ఎయిరిండియా విమానం 613 తిరుచ్చి నుంచి షార్జాకు శుక్రవారం సాయంత్రం బయల్దేరింది. ఆ సమయంలో విమానంలో 144 మంది ప్రయాణికులు ఉన్నారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే హైడ్రాలిక్ వ్యవస్థ విఫలమైనట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని ఏటీసీకి తెలియజేయడంతో అప్రమత్తమైన అధికారులు.. అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు.ఈ క్రమంలో సురక్షిత ల్యాండింగ్ కోసం దాదాపు రెండు గంటలపాటు గాల్లోనే తిరిగిన ఎయిరిండియా విమానం.. చివరకు శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో తిరుచ్చి విమానాశ్రయంలో సుక్షితంగా ల్యాండైంది. కాగా, ఎయిరిండియా విమానంలో తిరుచ్చి విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విజయదశమి పర్వదినం వేళ పెను ప్రమాదం తప్పిందంటూ అమ్మవారిని తలచుకుంటున్నారు.మరోవైపు, ఎయిరిండియా విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సంతోషం వ్యక్తం చేశారు. సురక్షిత ల్యాండింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రయాణికుల భద్రత కోసం 20 అంబులెన్స్‌లు, ఫైరింజిన్లను విమానాశ్రయానికి తరలించామని చెప్పారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# మూసీ మురికిని ఏం చేస్తారు..

- మూసీలో ఉన్నవారంతా పేదలే
- వారికి అండగా బిజెపి ఉంటుంది..
- 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరో సారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ పక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగు నీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని.. 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ధనవంతులు ఎవరూ లేరు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందు వాళ్లతో చర్చించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం.. అ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది? కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనకూడా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార్ఖండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

# లెబనాన్ శాంతి పరిరక్షణ కార్యాలయంపై దాడులు

**న్యూఢిల్లీ,అక్టోబరు 11 :** బీరుట్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలు ఉన్న చోట ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తుండటంతో అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస శాంతి పరిరక్షణ దళాల్లో మన సైనికులు పనిచేస్తున్న వేళ ఈ వ్యవహారంపై భారత్ స్పందించింది. ఈ వివాదం ప్రాంతీయ యుద్ధంగా మారకుండా చూడటం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడింది. అయితే, తాజా ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు ఇతర పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను తరలించే పక్రియను ప్రస్తుతం చేపట్టడం లేదని భారత విదేశాంగశాఖ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ కార్యాలయంపై దాడులు జరగడం ఆందోళనకరమని భారత విదేశాంగశాఖ అభిప్రాయపడింది. లెబనాన్ సరిహద్దు లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై ఆందోళనకరం. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాం. ఐరాస ప్రాంగణాలను అందరూ గౌరవించాలి. ఐరాస శాంతి పరిరక్షకులు, ఆ సంస్థ నిర్ణయాలను గౌరవించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో నెలకొంటున్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఓ ప్రకటన విడుదల చేశాం. అక్కడ చోటుచేసుకుంటున్న హింస, పరిస్థితులు ఎంతగానో ఆందోళన కలిగిస్తున్నాయి. సంబంధిత భాగస్వామ్యపక్షాలు సంయమనం పాటించాలని, పౌరులకు రక్షణ కల్పించాలని పునరుద్ఘాటించాం. ఈ ఘర్షణ మరిన్ని ప్రాంతాలకు విస్తరించకూడదు. చర్చలు, దౌత్య మార్గాల్లో సమస్యను పరిష్కరించుకోవాలని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. యునైటెడ్ నేషన్స్ ఇంటరిమ్ ఫోర్స్ ఇన్ సౌత్ లెబనాన్ శాంతిపరిరక్షణ దళాల్లో భాగంగా భారత సైన్యం కూడా దక్షిణ లెబనాన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. 50దేశాల నుంచి దాదాపు 10,500 మందితో కూడిన దళాలు యూఎన్ఐఎఫ్ఐఎల్‌లో ఉన్నాయి. ఇందులో భారత్‌కు చెందిన 900 మందితో కూడిన బెటాలియన్ అక్కడ విధుల్లో ఉంది.

# ఈ.డబ్ల్యూఎస్ రిజర్వేషన్లను నిలుపుదల చేయాలి

## ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

**తెనాలి,అక్టోబర్ 11 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ప్రవేశపెట్టిన ఈ. డబ్ల్యూ. ఎస్ రిజర్వేషన్లను నిలుపుదల చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలి రైల్వే స్టేషన్ సమీపంలోని సంఘ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వం తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు ప్రవేశ పెట్టడం బీసీలకు నష్టం చేయడానికే నని శంకర్రావు విమర్శించారు. దేశంలో 54 శాతం ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్లు ఇచ్చిన ప్రభుత్వం 10% కూడా మించని అగ్ర వర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అగ్రవర్ణాలలోని పేదలకు సాయం చేయాలంటే ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ద్వారా వారి ఆర్థిక అభివృద్ధి తోడ్పడాలి తప్ప, రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని హితవు పలికారు. రాజ్యాంగం మౌలిక స్వభావానికి విరుద్ధమైన 13వ రాజ్యాంగ సవరణను, ఈ. డబ్ల్యూ .ఎస్ రిజర్వేషన్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విస్తృత ధర్మాసనం ద్వారా పునః సమీక్షించి అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని శంకర్రావు విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం తెనాలి అధ్యక్షులు కుర్రా శీను మాట్లాడుతూ దేశంలో కుల గణన చేపట్టి అణగారిన వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ యాక్షన్ మొదలు..

(మొదటిపేజీ తరువాయి)

ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సాగు సాధ్యం కాని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని.. కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, బ్లూ బ్యాచ్ ఆగడాల వల్ల పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అనిపిస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వరదలొస్తే జగన్‌లా పరదాలు కట్టుకునట్లు.. సీఎం చంద్రబాబు అండ్ టీమ్ ఇంట్లో కూర్చోలేదన్నారు. మాజీ సీఎం జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలానే ఆత్మలతో మాట్లాడి కియా తమ ఘనతే అన్నారని, ఇప్పుడు టీసీఎస్ గురించి ఏ ఆత్మతో మాట్లాడారని ప్రశ్నించారు. జగన్ హయాంలో తరిమేసిన పరిశ్రమలన్నీ మళ్లీ తెస్తున్నామని.. ఇందుకు లూలూ, అశోక్ లైల్యాండ్ లే ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ఇటీవల ముంబైలో టాటా సన్స్ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇంకోవైపు.. హీరానందానీ సంస్థల డైరెక్టర్ హర్ష్ హీరానందానీతో సమావేశం అయినట్లు నారా లోకేశ్ ప్రకటించారు. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు, విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌లకు ఉన్న అవకాశాలపై చర్చించానని లోకేశ్ పేర్కొన్నారు.టీసీఎస్‌ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేర కు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి.. విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం. చిన్న పరిశ్రమలనూ ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నాం' అని లోకేశ్ తెలిపారు. రోజుకు 70 కార్ల సర్వీస్ చేసేలా ఆధునిక వసతులతో ఇక్కడ కియా షోరూమ్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో మంత్రులు మండిపల్లి రామ్‌ప్రసాద్, పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసిద్ధ సినీనటులు, తన ఆత్మీయ మిత్రులు డా..రాజేంద్రప్రసాద్‌కు పుత్రికా వియోగం కలిగిన వార్త విని, భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్ వి గంగాధర శాస్త్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయనను పరామర్శించారు. ఆయనతో కాసేపు ఆధ్యాత్మికం గా గడిపారు. కొన్ని 'భగవద్గీత' శ్లోకాలను తాత్పర్యంతో వివరిస్తూ ఆయనను ఓదార్చారు. ఆ సమయంలో గంగాధర శాస్త్రితో ప్రముఖ వైద్యులు డా..సతీష్‌కుమార్ కూడా ఉన్నారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త..

**శబరిమల,అక్టోబరు 11 :** శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు కేరళ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాబోయే మండలం మకరవిళక్కు సీజన్ కోసం శబరిమల ఆలయ దర్శన సమయాలను రీషెడ్యూల్ చేసింది.భక్తుల కోసం దర్శన సమయాన్ని పెం చింది. ఉదయం 3 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శన సమయం ఉంటుంది. భక్తుల దర్శనానికి 17 గంటల సమయం ఇచ్చింది. ప్రధాన పూజారితో సంప్రదింపులు జరిపిన తర్వాత దర్శన సమయంపై నిర్ణయం తీసుకున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ) అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు."తాంత్రి (ప్రధాన పూజారి) ఈ విషయంలో చాలా సహకారాన్ని అందించారు. ఈసారి శబరిమలలో వర్చువల్ క్యూ వ్యవస్థ మాత్రమే అమలులో ఉంది.

# నోబెల్ శాంతి బహుమతి..

- జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థ ఎంపిక

**స్టాక్‌హోం,అక్టోబరు 11 :** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి -2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది.

# దసరా అంటే మహిళా శక్తికి నిదర్శనం



- విజయవాడలో కన్నుల పండు నారీ శక్తి విజయోత్సవం
- పున్నమి ఘాట్, బబ్బూరి గ్రౌండ్స్‌లో మూడ్రోజులపాటు నిర్వహించే నారీ శక్తి ఉత్సవంలో మొదటి రోజు కార్యక్రమం ప్రారంభం...
- 9 మంది మహిళలకు పసుపు కుంకుమలు అందజేత
- తొలిరోజులో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఎం నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి..









**విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** పండుగలు ప్రజల జీవితాల్లో ఒక భాగమని దసరా పండుగ మాత్రం మహిళలకు ప్రత్యేకమని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్, బబ్బూరి గ్రౌండ్‌లో మూడు రోజులపాటు నిర్వహించే నారీ శక్తి విజయోత్సవాల్లో మొదటి రోజు నారా భువనేశ్వరి ముఖ్య అతిధిగా శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరితోపాటు దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మరియు మన సంస్కృతి, సాంప్రదాయాలను అందరికీ తెలియజేసేందుకు కనకదుర్గమ్మ చరణాల చెంత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పండుగలను మన తెలుగు ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారన్నారు. అంతేకాదు పండుగల నిర్వహణ అనేది మన సంస్కృతి, సాంప్రదాయాలను పాటించడమేనన్నారు. దసరా అంటే మహిళా శక్తికి నిదర్శనమని, స్త్రీ శక్తి గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. మహిషాసురుడి వధకు గుర్తుగా దసరా పండుగ నిర్వహిస్తున్నారని, దసరా అంటే అందరికీ గుర్తొచ్చే క్షేత్రం ఇంద్రకీలాద్రి అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళా



సాధికారతకు ఆనాడు దివంగత ఎన్టీఆర్ కృషిచేస్తే, ఆయన స్ఫూర్తిగా విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ స్త్రీని ఎలా గౌరవించాలని భావితరాలకు చెప్పే వేదికగా ఈ శక్తి విజయోత్సవం ఉండాలని ఆకాంక్షించారు. అమ్మ, అక్క, చెల్లి, ప్రతి ఆడపిల్లను గౌరవించుకోవాలనే తత్వం పిల్లలందరికీ ప్రతి తల్లి నేర్పించాలన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల



దుర్గేష్ మాట్లాడుతూ మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.. త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు. స్వాతంత్రోద్యమ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి దగ్గర్నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజానిధుల వరకు మహిళా మణులు తమ సేవలందిస్తున్నారన్నారు. ఆలయాన వెలసిన ఆ



దేవుని రీతిగా.. ఇల్లాలే ఈ జగతికి జీవనజ్యోతి అన్నవిధంగా మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలన్నారు. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదరకరమైన వాతావరణంలో నవదుర్గలు ప్రతిబింబించేలా మహా హారతి, దసరా ఉత్సవాల చరిత్ర, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కనకదుర్గ అమ్మవారి చరిత్రను వివరించేలా ఇంద్రకీలాద్రి ప్రాశస్త్యం, నవ అవతారాల వివరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, కోలాటం, డప్పు, తప్పెట గుళ్లు, తెలంగాణ బోనాలు వంటి కళా ప్రదర్శనలతో పాటు హస్తకళా ప్రదర్శనలు, అంతర్జాతీయ రుచులతో ఫుడ్ ఫెస్టివల్, బొమ్మల కొలువు తదితర కార్యక్రమాలు ప్రదర్శించారు. నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా విజయవాడలో వచ్చిన వరదల విపత్తులను ఎదుర్కొని ధైర్యంగా నిలదొక్కుకున్న 9 మంది మహిళా మణులను నారా భువనేశ్వరి స్వయంగా కుంకుమ బొట్టు పెట్టి పసుపు కుంకుమలు అందించారు... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలువురు ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, న్యాయమూర్తుల సతీమణులు, వివిధ రంగాల నిపుణులు, టూరిజం ఎండీ అభిషిక్త్ కిషోర్, ఎన్టీఆర్ జిల్లాకలెక్టర్ డాక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## - కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పర్వదినం జిల్లా ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జిసృజన జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల కల్పన, విద్యా, ఉపాధి, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో గణనీయమైన విజయాలు సాధించేందుకు ఈ విజయదశమి పునాది కావాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు తోడుగా నిలవాలన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



- భక్తి శ్రద్దలతో శరన్నవరాత్రి ఉత్సవాలు
- నేటి హంసవాహన సేవను రద్దు చేసిన ప్రభుత్వం
- కృష్ణా నదిలో నీటి ప్రవాహం కారణంగా నిర్ణయం

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్















### ఏపిలో తక్కువ ధరలకే

# వంటనూనెలు

## రేషన్ దుకాణాల్లో అందుబాటులో సరుకులు

**అమరావతి, అక్టోబరు 11 (ఆంధ్రపత్రిక):** పండుగవేళ సామాన్యులకు ఏపీ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన ఈ తరుణంలో తక్కువ ధరకే వంటనూనెలను అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో కిలో పామాయిల్ రూ. 110,సన్‌ఫ్లవర్ నూనె రూ. 124కే అందించాలని నిర్ణయించింది. ఈ ధరలు నేటి నుంచి ఈ నెలాఖరు వరకు అందుబాటులో ఉండనున్నాయి. అయితే ఒక్కో రేషన్ కార్డుపై మూడు లీటర్ల పామాయిల్, ఒక లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ చొప్పున మాత్రమే ఇవ్వనున్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వర్తక సంఘాల ప్రతినిధులతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు. ఇండోనేసియా, మలేసియా, ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజి ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు వివరించారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్రమంతటా ఒకే ధరపై విక్రయించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. దీనికి డీలర్లు, సప్లయర్స్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రతి రేషన్ కార్డుపై సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను గరిష్ఠంగా 124, పామాయిల్‌ను రూ. 110కి విక్రయించేందుకు అంగీకరించారు.






Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com